epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుక.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 327 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 8 ఆగస్టు 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

# రైతుల సంక్షేమమే మాకు ప్రాధాన్యం

**వారికి నష్టాన్ని కలిగించే విషయంలో రాజీపడబోం**
**ట్రంప్ సుంకాలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక**
**స్వామినాథన్ శతజయంతి ఉత్సవాల్లో ప్రసంగం**



**న్యూఢిల్లీ :** భారత్ తన అవసరాలు, ప్రజయోజనాల విషయంలో ఎలాంటి రాజీపడబోదని, ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఎవరి ఒత్తిళ్లకో లొంగి నడుచుకునేందుకు సిద్ధంగా లేదన్నారు. రష్యా చమురును కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై సుంకాలను రెట్టింపు చేశారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటివరకు ఉన్న 25శాతం సుంకాలను 50శాతానికి పెంచుతున్న ట్లు- ప్రకటించారు. ఈ పరిణామాలపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ అమెరికాను ఉద్దేశిస్తూ గట్టిగా బదులిచ్చారు. దివంగత వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దిల్లీలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రధాని మోదీ

మిగతా 4 లో



# బీసీ బిల్లును వెంటనే ఆమోదించండి

**42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఆర్డినెన్స్**
**బీసీలపై చిత్తశుద్ధిని నిరూపించుకోండి**
**రాష్ట్రపతిని నేరుగా కలసి విన్నవిస్తాం**
**బీజేపీ, బీఆర్ఎస్‌ల కితాబు అవసరం లేదు**
**మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి**

**న్యూఢిల్లీ :** బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నారు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశామని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాల పక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో రిజర్వేషన్ల అంశం ఉందన్నారు. వాళ్లకు నిజంగా బీసీలపై

మిగతా 2 లో



02

## తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి కృషి

**సీఎం రేవంత్‌రెడ్డితో అమిటీ వర్సిటీ ఛాన్సలర్**

## బీసీ బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచండి

02

**కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఎం వినతి**

**మంత్రులతో కలసి ఖర్గేతో భేటీ అయిన రేవంత్**
**బీసీ బిల్లును బీజేపీ, బీఆర్ఎస్ అడ్డుకుంటున్నాయని ఆరోపణ**
**బీఆర్ఎస్ శిఖండిపాత్ర పోషిస్తుందని మండిపాటు**



## జలవియంలోనే ఉత్తరకాశీ

జాడతెలియకుండా పోయిన 50మంది ధారాలిలో హృదయ విదారక దృశ్యాలు


.. వివరాలు 4లో



## రాజగోపాల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్?

సంజాయిషీ కోరనున్న క్రమశిక్షణ కమిటీ

.. వివరాలు 3లో



## ఇన్‌స్టాలో భార్య ఫోటోలతో వేధింపులు

.. వివరాలు 2లో

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

**నామినేషన్లకు 21 చివరితేదీ..25న ఉపసంహరణ**
**సెప్టెంబర్ 9న రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నిక**




04




# నేతన్నకి భరోసా

## చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యం

- ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం
- ఉచిత విద్యుత్ పథకం' ద్వారా చేనేత కుటుంబాలకు లబ్ధి
- నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ సౌకర్యం..రూ.4,000కు పెంపు
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీవ్ర సంక్షోభంలోకి చేనేత రంగం
- చేనేత కళాకారులతో ముఖాముఖిలో చంద్రబాబు



**మంగళగిరి :** చేనేతల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నెల నుంచే చేనేత మగ్గాలకు 200 యూనిట్లు-, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు

మిగతా 5 లో

# బీజేపీతో ఈసీ కుమ్మక్కు

**ఓట్ల చోరీ జరిగిందన్న కాంగ్రెస్ అగ్రనేత**

**జనాభా కంటే ఓటర్లే ఎక్కువ**
**ఎగ్జిట్ పోల్స్, ఒపీనియన్ పోల్స్ కు అంతుచిక్కని విధంగా ఫలితాలు : రాహుల్ గాంధీ**




ఈసీ, బీజేపీ కుమ్మక్కుతో దేశంలో భారీ నేరం జరుగుతోందని లోక్ సభలో విపక్షనాయకుడు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆరోపించారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. కొన్ని రోజులుగా ఈసీపై కాంగ్రెస్ ఆరోపణలు చేస్తోంది. దీనికి సంబంధించి మీడియా సమావేశంలో కొన్ని విషయాలను ఆయన బయటపెట్టారు.

**న్యూఢిల్లీ :** నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తున్నామని ఈసీ చెబుతోందని రాహుల్ గాంధీ అన్నారు. కానీ, ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇటీవల జరిగిన అనేక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై తమ పార్టీ పరిశోధన చేసిందని ఆయన అన్నారు. ఇందులో తమ అనుమానాలు చాలా వరకు

మిగతా 4 లో



# హైదరాబాద్‌లో వర్ష బీభత్సం

**హైదరాబాద్ :** నగరంలో పెనుగాలులతో కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, హిమాయత్‌నగర్, లక్డీకపూల్, నాంపల్లి సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పంజాగుట్ట, ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట్, మాదపూర్, కొండాపూర్, బయోడైవర్సిటీ–, ఐకియా సెంటర్, ఏఎంబీ, ఇనార్బిల్ మాల్, కొండాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, హైటెక్‌సిటీలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.. వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వచ్చే 2 రోజులపాటు– రాష్ట్రంలో విస్తారమైన వర్షాలు పడే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో పాటు– రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు భారీ వర్ష సూచన ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. జీహెచ్‌ఎంసీతో పాటు– పోలీస్, ట్రాఫిక్, హైడ్రా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని.. లోతట్టు– ప్రాంతాల్లో తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. సిటీ–లో ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని.. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

### చేనేత ఉపాధి మాత్రమే కాదు...వారసత్వ కళ

### పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్రప్రదర్శనను ప్రారంభించిన తుమ్మల



**హైదరాబాద్ :** చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, అదేవిధంగా జియో ట్యాగింగ్ లో కూడా మనమే ముందున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదు అని, భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇది తరతరాలుగా వారసత్వంగా అందిన హస్తకళ. ఈ కళను పరిరక్షించడం బాధ్యత మనందరి మీద ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, వస్త్రాన్నిచ్చే నేతన్నకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు– చేసిన చేనేత ప్రదర్శన కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ చేనేత పురస్కారానికి ఎంపికైన చేనేత కళాకారులకు ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించిందని, గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్దిపేట గొల్లభామ, వరంగల్ దర్రిస్, కరీంనగర్ బెడ్‌షీట్లు– వంటి ఉత్పత్తులు అంతర్జాతీయంగా పేరుగాంచాయని పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలనే ఆదేశాలు ఇచ్చినట్టు– తెలిపారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ద్వారా య–ువతకు నైపుణ్య శిక్షణ అందిస్తూ చేనేత కళను కొత్త తరం వరకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా త్రిళింగ పట్టు– చీరలను,లోగోను మంత్రి ఆవిష్కరించారు. చేనేత కార్మికులకు ఏ సమస్య వచ్చిన మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రిగారు హామీ ఇచ్చారు. చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు– చేసిన వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 పైగా స్టాల్స్ ను మంత్రి ప్రారంభించి, వారు తయారుచేసిన చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ముఖ్యంగా జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు–చేసిన స్టాల్లోని వస్త్రాలను మంత్రి ప్రత్యేకంగా పరిశీలించి అభినందించారు. అంతేకాకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు ఎన్నికైన వారు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించిన ఆయన, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. అంతరించిన పోతున్న చేనేత కళలన్నింటికి పునర్వైభవం తెచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. అందులో భాగంగా రెండు సంవత్సరాల కాల వ్యవధితో నేతన్న పొదుపు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. మరణించిన చేనేత కుటుంబానికి అండగా ఉండేలా నేతన్నకు భద్రత పథకం ద్వారా మరణించిన కుటుంబ నామినికి 5 లక్షలు అందజేస్తున్నామన్నారు. మార్చి నెలలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా చేనేత రుణమాఫీ కోసం 33 కోట్లు– విడుదల చేశామన్నారు. చేనేత కార్మికులకు సంవత్సరానికి 18 వేలు, అనుబంధ కార్మికులకు 6 వేలు వచ్చేలా నేతన్న భరోసా పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఒఒఐ÷ు ని ప్రారంభించి, 120 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు.

# ఇన్‌స్టాలో భార్య ఫోటోలతో వేధింపులు

### ఫిర్యాదుతో పోలీసుల దర్యాప్తు

**హైదరాబాద్,ఆగస్ట్ 7 :** సికింద్రాబాద్ రాంగోపాల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ విషయం వెలుగు చూసింది. ఓ వ్యక్తి తన సొంత భార్య ఫోటోలను ఇన్‌స్టాలో పెట్టి వేధింపులకు దిగాడు. పెళ్లయిన మూడు నెలలకే భార్యపై అనుమానం పెంచుకున్న భర్త ఆమె ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టి వేధింపులకు పాల్పడ్డాడు. రాంగోపాల్‌పేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భీమ్ రాజ్, ఓ యువతి మూడు నెలల క్రితం ఆర్య సమాజ్‌లో వివాహం చేసుకున్నారు. మద్యానికి బానిసైన భీమ్‌రాజ్ కొన్ని రోజులుగా భార్యను వేధిస్తున్నాడు. ఆమెకు సంబంధించిన అసభ్యకరమైన ఫొటోలతో పాటు– దుర్భాషలాడుతూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టులు పెట్టాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన యువతి పుట్టింటికి వచ్చి ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు భర్త భీమ్‌రాజ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# బీసీ బిల్లును వెంటనే ఆమోదించండి

మొదటి పేజీ తరువాయి

ప్రేమ ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీ లకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు. మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉందన్నారు సీఎం రేవంత్. తమ ఆఖరి పోరాటాన్ని పూర్తి చేశాం.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు రేవంత్. కేంద్రం బిల్లుకు ఆమోదించక పోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటాం మన్నారు.లోకల్ బాడీ ఎన్నికలను సెప్టెంబర్ 30 లో పు నిర్వహించాలని హైకోర్ట్ చెప్పిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తాం. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం



తీసుకుంటారని భావిస్తున్నాం. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు భావించాల్సి ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు– ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం అని సీఎం తెలిపారు. సమయం కూడా తక్కువగా ఉందని అందుకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.

# బీసీ బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచండి

**న్యూఢిల్లీ :** బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికి పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచాలని సిఎం రేవంత్ నేతృత్వంలోని బృందం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కోరింది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. పార్లమెంట్‌లోని రాజ్యసభ విపక్ష నేత ఛాంబర్‌కు వెళ్లిన సీఎం బృందం బీసీ పోరుబాట ధర్నా, ఇతర కార్యక్రమాల గురించి ఖర్గేకు సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. రాష్ట్రంలో కులగణన జరిగిన తీరు, అసెంబ్లీలో బిల్లుల ఆమోదం అంశాలను వివరించారు. బిల్లులను ఆమోదించాలని కోరుతూ రాష్ట్రపతి అపాయింట్‌మెంట్‌కు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాకు ఇండియా కూటమి పార్టీల ఎంపీలు సంఘీభావం తెలిపిన విషయాన్ని ఖర్గేకు సీఎం వివరించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో కులగణన చేపట్టిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ సర్వే లెక్కల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించి రాష్ట్రపతికి పంపాం. ఆ రిజర్వేషన్లపై పోరాడేందుకే దిల్లీకి వచ్చాం. జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా నిర్వహించి కేంద్రాన్ని నిలదీశాం. గల్లీలో కాదు.. దిల్లీలోనే తేల్చుకుందామని దేశ రాజధానికి వచ్చాం. ఈ ధర్నాకు 100 మంది ఎంపీలు మద్దతు ఇచ్చారని సిఎం అన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షా అడ్డుకున్నారు. ఆ అపాయింట్‌మెంట్ కోసం మంత్రివర్గం మొత్తం ఎదురు చూస్తోంది. రాష్ట్రపతిని కలిసే అవకాశం మాకు ఇవ్వకపోవడం శోచనీయం. ముస్లిం రిజర్వేషన్ల సాకుతో ఓబీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు భాజపా చూస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని భాజపాతో భారత రాష్ట్ర సమితి అంటకాగుతోంది. భాజపా తప్పిదాలను భారత రాష్ట్రసమితి నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. మా ధర్నాలో ఆ పార్టీ రాజ్యసభ ఎంపీలు పాల్గొనలేదు సరికదా.. మమ్మల్ని అవహేళన చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లను ఆ రెండు పార్టీలు అడ్డుకుంటున్నాయి. వారిని బీసీ ద్రోహులుగా తెలంగాణ సమాజం భావిస్తోంది. ఏ సమస్యను దీర్ఘకాలం వాయిదా వేసినా అది మిమ్మల్నే బలితీసుకుం టుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేతలు అందరూ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. కులగణనలో సంపూర్ణ వివరాలు సేకరించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని ఇ÷ూ చట్టం చేసిందని, ఇ÷ూ చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు– చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు– తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై జాతీయ స్థాయిలో పోరాడాలనే ఢిల్లీకి వచ్చామని రేవంత్ వెల్లడించారు.

ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడంపై గల్లీ లీడర్లలా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు. కులగణన సర్వేపై కిషన్‌రెడ్డికి ప్రెజెంటేషన్ ఇస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డి డేట్, –టైమ్, ప్లేస్ ఫిక్స్ చేస్తే.. కిషన్‌రెడ్డి అనుమానాలను అధికారులు నివృత్తి చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.



# తెలంగాణలో పర్యాటక రంగం అభివృద్ధి

### షూటింగ్‌లకు అనుగుణంగా ఆకర్శించేలా చర్యలు

### జయేశ్ రంజర్ అధ్యక్షతన ప్రత్యేక భేటీలో నిర్ణయం

**హైదరాబాద్ :** సినిమా షూటింగ్‌లకు తెలంగాణను అత్యంత స్నేహపూర్వక, తక్కువ పెట్టుబడులతో అత్యంత లాభదాయకమైన గమ్యస్థానంగా మార్చే అవకాశాలపై అధికారుల స్థాయిలో చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రోత్సహించడానికి నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, య–ువజనాభివృద్ధి, పర్యాటక , సంస్కృతిక, శాఖ, ముఖ్యమంత్రి కార్యాలయంలోని పరిశ్రమలు, పెట్టుబడుల సెల్ సిఇఒ జయేష్ రంజన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశం జరిగింది. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు– ప్రోత్సహించడానికి నేడు స్టేక్ హోల్డర్ల సమావేశం నిర్వహించారు. ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికల ద్వారా తెలంగాణను ప్రధాన పర్యాటక కేంద్రంగా మార్చడంపై దృష్టి సారించేందుకు గాను ఈ సమావేశం తాజ్‌కృష్ణలో నిర్వహించారు. మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్స్ లు, ఎగ్జిబిషన్‌లు ఈవెంట్ వేదికలు, ట్రావెల్, హాస్పిటాలిటీ–, ఏవియేషన్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగాల నుండి దాదాపు 40 మంది కీలక స్టేక్ హోల్డర్లు, పరిశ్రమ ల ప్రతినిధులు సమావేశమై రాష్ట్ర ర్యాటక ప్రొఫైల్ అభివృద్ధికి సమగ్ర రోడ్‌మ్యాప్‌పై చర్చించారు. పరిశ్రమ స్టేక్తో హోల్డర్లతో పాటు–, ఈ సమావేశంలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి శ్రీమతి స్నేహజ , వల్లూరు క్రాంతి, సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంకలు కూడా పాల్గొన్నారు. ఈ అంశంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ఆగస్టు చివరి నాటికి లేదా ప్రపంచ పర్యాటక దినోత్సవం నాటికి ప్రకటించ జరుగుతుందని జయేష్ రంజన్ ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు గారితో కలిసి ఫిల్మ్ టూరిజం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం హాస్పిటాలిటీ– మేనేజ్‌మెంట్ గచ్చిబౌలి కు సంబంధించి స్టేక్ హోల్డర్ల సమావేశాన్ని కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఫిల్మ్ స్టూడియోలు, సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్, ఫారెస్ట్, ఎండోమెంట్స్ ,హెరిటేజ్ తెలంగాణ వంటి ప్రభుత్వ విభాగాల నుండి దాదాపు ఇరవై మంది ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశం నుండి మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉన్న ఉత్తమ పాలసీలపై చర్చించారు. సింగిల్ విండో వ్యవస్థలో అన్ని సినిమా షూటింగ్ అవసరాల కోసం

# తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి కృషి

### సీఎం రేవంత్‌రెడ్డితో అమిటీ వర్సిటీ ఛాన్సలర్



**న్యూఢిల్లీ :** తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి తమ వంతుగా సేవలు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి అమిటీ– యూనివర్సిటీ ఛాన్సలర్ అతుల్ చౌహాన్ తెలిపారు. ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డిని అమిటీ– యూనివర్సిటీ– ఛాన్సలర్ అతుల్ చౌహాన్ గురువారం కలిశారు. తెలంగాణలో తమ యూనివర్సిటీ– ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసినందుకు ముఖ్యమంత్రికి ఛాన్సలర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ–తో తాము ఒప్పందం చేసుకుంటామని... స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో భాగస్వాముల వుతామని చౌహాన్ సీఎంకు తెలియజేశారు. మెరుగైన వసతులు, నాణ్యమైన విద్యా బోధనతో ఇప్పటికే అమిటీ–కి మంచి పేరు ఉందని.... తెలంగాణలో మరింతగా రాణించేందుకు కృషి చేస్తామని సీఎంకు చౌహాన్ తెలిపారు. కార్యక్రమంలో అమిటీ– యూనివర్సిటీ– ప్రతినిధి రామచంద్రం పాల్గొన్నారు.

# అందరి లెక్కలు సరిచేస్తాం

**రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బీఆర్ఎస్**

**కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన ప్రజలు**

**మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నారు**

**పార్టీమారిన ఎమ్మెల్యేల తీరు అధ్వాన్నం**

**తెలంగాణ భవన్‌లో కేటీఆర్ వెల్లడి**



**హైదరాబాద్,ఆగస్ట్ 7 :** రెండున్నరేళ్లలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ పాలనలో అందరికీ న్యాయం జరిగింది. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి విచిత్రంగా ఉంది. భూములు విలువలు పడిపోయాయి. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోంది. పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారు. ఐఏఎస్‌లు రాజకీయాలు మాట్లాడటం సరికాదు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ఓట్లు ఉన్నప్పుడు కాదు.. నాట్లు- వేసేటప్పుడు రైతుబంధు ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాక ప్రభుత్వం రైతుబంధు నిలిపివేస్తుంది. ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు పెట్టి బీసీ సబ్‌ఎ÷-లాన్‌ను ప్రవేశపెట్టాలి. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ అంటే భయం పట్టు-కుంది. అందుకే దిల్లీలో కూడా ఆయన్నే విమర్శిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జరిగిన మంచి పనులు కార్యకర్తలు చెప్పలేకపోయారు.. అందుకే ఓడిపోయాం. కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయడానికి అందరం కలిసికట్టు-గా పనిచేయాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉన్నంత కాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనవసరంగా గెలిపించామని రైతులు, మహిళలు, నిరుద్యోగులు బాధపడుతున్నారు. మొన్ననే నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్‌కు సంవత్సరికం చేశారు. కొడంగల్‌లో విషయం అర్థమైంది కాబట్టే కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీలో ఉండే ప్రయత్నం చేయట్లేదు. ఎక్కడ కోల్పోయామో అక్కడే వెతుక్కోవాలి. నేల విడిచి సాము చేయొద్దు. గట్టిగా పని చేస్తే మనమే గెలవబోతున్నాం. అప్పుడు అధికారులందరూ మన చుట్టే తిరుగుతారు. పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విపరీతమైన కోపం ఉంది. మనకు ఓటేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారు. అవసరమైతే మనం చేసిన తప్పులను క్షమించండి అని అడగాలి. పద్ధతిగా పని చేయాలి. పోయినా పదేండ్లలో పార్టీని పెద్దగా చూడలేదు. వచ్చేసారి కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఆర్థికంగా బలోపేతం చేస్తాం. పార్టీ నిర్మాణంపై కూడా దృష్టి పెడుతాం. బీఆర్ఎస్ ఉండనే ఉండదు బీజేపీలో పోతదని తలకు మాసినోళ్లు అంటు-న్నరు మనకేం కర్మ పట్టింది. తెలంగాణ ఉన్నంతకాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది. రెండు పార్టీలకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం. మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని గులాబీ సైనికులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇకపోతే పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు కేటీఆర్ చురకలంటించారు. ఆ పదిమంది ఎమ్మెల్యేలు విచిత్రంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మన పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కొంతమంది పార్టీ మారారు. ఇక పార్టీ మారిన తర్వాత.. పార్టీ మారినం అని చెప్పుకోవాలి కదా..! ఏ పార్టీలో ఉన్నావ్ అంటే ఈ పార్టీలో ఉన్నా అని చెప్పుకోవాలి. ఇక ఓ వీడియోలో ఏ పార్టీలో ఉన్నావ్ సర్ అని ఓ విలేకరి అడుగుతుంటే ఏ పార్టీలో ఉండాల్నో ఆ పార్టీలోనే ఉన్నా అంటడు ఓ ఎమ్మెల్యే. మీ పిల్లలకు బయటకు పోయి టైమ్‌కు రాకపోతే.. ఫోన్ చేసి అడిగినప్పుడు యేడా ఉండాల్నో అక్కడే ఉన్నా అంటే వాన్ని దవడ మీదికెల్లి ఒక్కటి సంపుతవ్. ఇంటికి రాగానే దవడ మీద ఓటి సరుస్తామా..? లేదా..? అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఇక ఈ 20 నెలలో విచిత్రమైన అనుభవాలు చూస్తున్నాం. కాలే యాదయ్య ఏ పార్టీలో ఉన్నడు అని చిన్న పిల్లగాన్ని అడిగినా కాంగ్రెస్‌లో ఉన్నడు అని చెప్తరు. కానీ స్పీకర్‌కు అర్థమైతలేదు. ఆయన ఏ పార్టీలో ఉన్నడో శోధించి, పరిశోధించి, మళ్లీ ఎం-కై-÷-వరీ పెట్టి చెప్తారట. రేవంత్ రెడ్డి పరిపాలన వచ్చాక అనుభవాలు ఎంత తమాషాగా ఉన్నాయంటే.. పది మంది ఎమ్మెల్యేల పరిస్థితి ఎట్ల తయారైదంటే.. మీరు ఏ పార్టీలో ఉన్నారని అడిగితే.. మేం బీఆర్ఎస్‌లోనే ఉన్నామని సుప్రీంకోర్టులో రాస్తున్నారు. మరి నువ్వు కండువా కప్పుకున్నావ్ కదా అంటే ఇది దేవుని కండువా అని అంటు-న్నరు. అది కాంగ్రెస్ కండువా కాదు అని చెబుతున్నరు. ఇలా 20 నెలలుగా విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉంది అని కేటీఆర్ విమర్శించారు.

## రాజగోపాల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్?



**హైదరాబాద్ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డివ్యాఖ్యలను పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీవ్రంగా పరిగణిస్తోంది.మంత్రి పదవి రాకపోవడంతో ఇటీవల వరుసగా ఆయన అసహనం వెళ్లగక్కుతున్నారు. అలాగే సిఎం రేవంత్‌పైనా ఇష్టం వచ్చినట్లుగా మాటలు తూలుతున్నారు. తరచూ సిఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ఈ క్రమంలో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి రాజగోపాల్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడనున్నట్లు సమాచారం. తరచూ సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన వ్యాఖ్యల వల్ల ప్రభుత్వానికి, పార్టీకి నష్టం కలుగుతోందని క్రమశిక్షణ కమిటీ- భావిస్తోంది. ఎల్బీనగర్ నుంచి పోటీ- చేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ, నియోజకవర్గ ప్రజల కోసమే మునుగోడు నుంచి పోటీ- చేసినట్లు- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తనకు పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని.. అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కావాలా?మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానన్నారు. పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవులను అడ్డుపెట్టు-కుని సంపాదించేవాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవిని అడగటం లేదు. మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవి ఇస్తారా? ఇవ్వరా? అనేది పార్టీ అధిష్ఠానం ఇష్టం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు, నా జూనియర్లకు కూడా ఇచ్చారు. ఎవరి కాళ్లో మొక్కి పదవి తెచ్చుకోవాలను కోవట్లేదు. దిగజారి బతకడం నాకు తెలియదు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని అన్నారు. అంతకుముందు కూడా పలు సందర్భాల్లో సిఎం వ్యాఖ్యలను ఖండించారు. బోగస్ జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలను కూడా తప్పుపట్టారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతాం

**కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలు సాగనివ్వం**

**మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్**

**న్యూఢిల్లీ :** బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధేయ పద్ధతిలో పోరాడి అనుకున్నది సాధిస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా.. గెలిచిందని ఎద్దేవా చేశారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లోబీసీలు ఆ పార్టీని తిరస్కరించారని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే వచ్చే ఎన్నికల్లో భాజపా ఓటమి ఖాయమని పేర్కొన్నారు. శాసనసభలో బీసీ బిల్లుపై తీర్మానం సందర్భంలో కిషన్‌రెడ్డి దానికి వ్యతిరేకంగా అభిప్రాయం చెప్పిఉంటే ఆరోజే చర్చ జరిగేది. కానీ ఆ బిల్లు చట్టం రూపంలో మారి గవర్నర్ ఆమోదంతో దిల్లీకి వచ్చిన తర్వాత మీరు ముస్లింల పేరుతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. వారికి రిజర్వేషన్లు ఇప్పుడే కొత్తగా ఇవ్వడం లేదన్నారు. మిమ్మల్ని బహిరంగ చర్చకు కూడా ఆహ్వానించ దల్చుకున్నా. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి జంతర్ మంతర్ ధర్నా వరకు మేం బాధ్యతగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లో బిసిలు బిజెపిని తిరస్కరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపి చావుతప్పి కన్నులొట్ట అన్నట్లు-గా గెలిచిందని విమర్శించారు. బిసి రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతామని సవాల్ విసిరారు. బిసి రిజర్వేషన్లు పెంచపోతే వచ్చే ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీసీ కోటాను అడ్డుకునే కిషన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి బీసీలపై మాట్లాడేమాటలు కరెక్ట్ కాదన్నారు. బీసీ కోటా ఇవ్వడం కుదరదని కిషన్ రెడ్డి లేఖ ఇవ్వాలన్నారు. బీసీ కోటాకు బీజేపీ నేతలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందన్నారు. సమగ్ర కులగణ సర్వేను పకడ్బందీగా నిర్వహించామని చెప్పారు. అశాస్త్రీయమైన సర్వే చేసి, బీసీల సంఖ్యను తగ్గించారని కిషన్ రెడ్డి అన్నారు. ఆ తర్వాత దీనికి 10 శాతం ముస్లింలను చేర్చి.. బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు . తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల బీసీలకు కేవలం 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అందుతాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇది బీసీలను మోసం చేయడమేనని చెప్పారు. ముస్లింలను బీసీల్లో చేర్చడాన్ని బీజేపీ అంగీకరించదన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లు తొలగిస్తే, బీసీ రిజర్వేషన్ల బాధ్యతను తాను తీసుకుంటానని అన్నారు కిషన్ రెడ్డి. బీసీ రిజర్వేషన్లపై హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనే వాటిని అమలు చేయాలని కిషన్‌రెడ్డి అన్నారు. అది కాకుండా బట్టకాల్చి బీజేపీపై వేస్తామంటే ఊరుకోబోమని మండిపడ్డారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. సీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ హామీ ఇచ్చింది..దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత ఆ పార్టీదే. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలి తప్ప.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తానంటే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన అన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అనూహ్య ఘటన

**కాంగ్రెస్ నేతలపై వాటర్ బాటిల్ విసిరిన కోవా లక్ష్మి**

**ఆసిఫాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి సహనం కోల్పోయారు.. రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలపై విరుచుకుపడ్డారు.. చేతికి ఏది దొరికితే వాటిని విసిరేశారు. టేబుల్ పై ఉన్న వాటర్ బాటిళ్లను కాంగ్రెస్ నేత శ్యామ్ నాయక్ పై విసిరేస్తూ రచ్చ చేశారు. కొమరంభీం జిల్లా జన్కపూర్ లో గురువారం ఉదయం.. రేషన్ కార్డు పంపిణీ ప్రోగ్రాం నిర్వహించారు అధికారులు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కోవా లక్ష్మి ప్రవర్తనతో అక్కడ ఉన్న అందరూ షాక్ అయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. కొమరంభీం జిల్లా జన్కపూర్ లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. ఎమ్మెల్యే కోవా లక్ష్మి సహనం కోల్పోయి కాంగ్రెస్ నేతలు, ప్రజల మీద విరుచుకు పడ్డారు. కాంగ్రెస్ నాయకుడు శ్యామ్ నాయక్ పై వాటర్ బాటిల్స్ విసు-రుతూ రెచ్చిపోయారు కోవా లక్ష్మి. చేతికి ఏది దొరికితే అది విసురుతూ దాడి చేశారు ఎమ్మెల్యే. రేషన్ కార్డుల పంపిణి సందర్భంగా ఎమ్మెల్యేకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య వివాదం నెలకొంది.రేషన్ కార్డుల పంపిణీ గవర్నమెంట్ ప్రోగ్రాం అని.. ఇక్కడ రాజకీయాలు మాట్లాడొద్దని అన్నందుకు కాంగ్రెస్ నాయకులు, అధికారులపై విరుచుకుపడ్డారు ఎమ్మెల్యే లక్ష్మి. రాజకీయాలు మాట్లాడద్దని వారిస్తున్నా వినకుండా ఎందుకు మాట్లాడొద్దంటూ తిరిగి కాంగ్రెస్ నాయకులపై దాడికి దిగారు కోవా లక్ష్మి. ఎమ్మెల్యే తీరు పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రజలు.

## ఆర్టీసీలో ఉద్యోగాల పేరుతో ఎర

**బ్రోకర్లతో జాగ్రత్త అంటూ సజ్జన్నార్ హెచ్చరిక**

**హైదరాబాద్ :** టీజీఎస్‌ఆర్టీసీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఉద్యోగార్థుల్ని కొందరు మోసం చేస్తున్నట్లుగా యాజమాన్యం దృష్టికి వచ్చిందని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఇలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఉద్యోగాలు పైరవీలతో రావని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి మేరకు తమ సంస్థలో 3038 పోస్టుల భర్తీకి సంబంధించిన కసరత్తు మొదలైనట్లు- ప్రకటించారు. ఈ పోస్టులకు ప్రభుత్వ నియామక బోర్డుల ద్వారా నోటిఫికేషన్ త్వరలోనే వెలువడ నుందన్నారు. ఈ నియామక పక్రియ మెరిట్ ఆధారంగా పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు. అడ్డదారుల్లో ఎవరికీ కూడా ఉద్యోగాలు రావు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రలోభాలకు గురిచేసి డబ్బులు వసూలు చేసే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఉద్యోగార్థులకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఆర్టీసీలో ఉద్యోగాల పేరిట ఎవరైనా మిమ్మల్ని సంప్రదిస్తే వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సంస్థ సూచిస్తోందని పేర్కొన్నారు.

## నగరంలో మరోమారు భారీగా గంజాయి పట్టివేత

**హైదరాబాద్ :** నగరంలో మరోమారు భారీగా గంజాయి పట్టుబడింది. ఇటీవల దాడులుచేయడంతో పాటు కూపీ లాగడంతో పాటు పలుచోట్ల నిఘా పెట్టారు. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు.. నగరంలోని చైతన్యపురిలో ఓ వ్యక్తి వద్ద గంజాయి లభించడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. వాటిని విక్రయిస్తున్న వ్యక్తులు చిక్కారు. వారి నుంచి 11.5కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చైతన్యపురిలో భూక్య శ్రీకాంత్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి అతడి నుంచి 340 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అది ఎక్కడ నుంచి వచ్చిందని అతడిని ప్రశ్నించినప్పుడు అబ్బాస్ అనే వ్యక్తి వద్ద నుంచి తీసుకొచ్చానని నిందితుడు చెప్పాడు. అతడు ఇచ్చిన సమాచారంతో అతడి ఇంటికి వెళ్తే 850 గ్రాముల గంజాయి లభించింది. పోలీసులు అతడిని కూడా అరెస్టు చేసి విచారించారు. రెండో నిందితుడిని ఆరా తీయగా.. నడిమింటి మమత అనే మహిళ ఇంట్లో 10.693 కిలోల గంజాయి పట్టు-బడింది. వీటి విలువ రూ.6లక్షలు ఉంటు-ందని పోలీసులు తెలిపారు. ఈ రెండు కేసుల్లో నలుగురిపై కేసు నమోదు చేశామని, ముగ్గురిని అరెస్టు చేయగా.. ఒకరు పరారీలో ఉన్నారని చెప్పారు.

## చెట్టును ఢీకొన్న కారు.. ఇద్దరు వ్యక్తుల దుర్మరణం

**మెదక్,ఆగస్ట్ 7 :** మెదక్ జిల్లాలో ఘోర ప్రమాదంజరిగింది. ఇందులో ఇద్దరు దుర్మరణం చెందారు. కారు చెట్టుకు ఢీకొనడంతో వీరు ఇద్దరు దుర్మరణం చెందారు. ఈ ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్ల గ్రామం వద్ద నర్సాపూర్ - తూప్రాన్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. శివ్వంపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన కొడకంచి బాలమణి (70), నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన కారు డ్రైవర్ ఉప్పలపు ఆంజనేయులు (35) శివంపేట నుంచి నర్సాపూర్‌కు వెళ్తుండగా నర్సాపూర్-తూప్రాన్ 161 జాతీయ రహదారిపై శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్ల గ్రామం చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద కారు అదుపుతప్పి చెట్టు-ను ఢీకొంది. సీటు- బెల్టు పెట్టు-కోకపోవడం, ఎయిర్ బెలూన్ తెరుచుకోకపోవడంతో బాలమణి, ఆంజనేయులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి శవపరీక్షకు తరలించినట్లు- ఎస్సై తెలిపారు.

## శిబూసోరేన్ అంత్యక్రియల్లో రాహుల్, ఖర్గే

**అందుకే జంతర్‌మంతర్ ధర్నాకు రాలేదు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరణ**



**న్యూఢిల్లీ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోరుతూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన మహాధర్నాకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గైర్హాజరైన అంశంపై చీట్‌చాట్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరణ ఇచ్చారు. ఢిల్లీ ధర్నాకు ఇండియా కూటమి నేతలు వచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే జార్ఖండ్ మాజీ సీఎం శిబుసోరేన్ అంత్యక్రియలకు వెళ్లారని అందుకే గైర్హాజరైనట్టు- తెలిపారు. ఇండియా కూటమిలో కీలక నేత చనిపోతే పోకుంటే ఎలా.. అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కి పుస్తకాలు రాసే అలవాటు ఉంటే. పదేళ్లలో ఎన్నో పుస్తకాలు రాసే వాళ్ళమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. కేటీఆర్.. 20 నెలలకే పేర్లు రాసి పెడతా అంటున్నారని.. తాము పదేళ్లలో ఎంతో ఇబ్బంది పడ్డామన్నారు. వాళ్ళ లాగ తాము అరెస్టులు.. కేసులు పెట్టడం లేదన్నారు. నో పాలిటిక్స్... తనకు అభివృద్ధి ముఖ్యమన్నారు. నేషనల్ హైవే పనుల మీద ఢిల్లీలో ఉన్నట్లు తెలిపారు. ఎస్ఎలబిసి పనులు పూర్తి చేద్దాం అనుకుని పని మొదలుపెడితే... దిష్టి తగిలినట్టుంది.. కూలిందన్నారు. జగదీష్ రెడ్డి లాంటి వాళ్ళ పేర్లు నా ముందు తియ్యకండి. జగదీశ్ రెడ్డి లెవెల్‌కి నన్ను దిగజార్చకండని అసహనం వ్యక్తం చేశారు. సినిమా కార్మికుల సమస్యలపై స్పందిస్తూ.. రేపు సమావేశం నిర్వహిస్తుట్లు వెల్లడించారు. దిల్ రాజు వాళ్ళను రేపు రమ్మని చెప్పానని... . కార్మికుల సమస్యలపై చర్చ చేసి మాట్లాడతానన్నారు.

## రోడ్డు ప్రమాదంతో బయటపడ్డ కిడ్నాప్

**మహిళను బంధించి తీసుకెల్తుండగా రోడ్డు ప్రమాదం**

**హైదరాబాద్ :** రోడ్డు ప్రమాదం ఓ మహిళ కిడ్నాప్ కేసును బట్టబయలు చేసింది. ఆమెను అపహరించి కారులో తీసుకెళ్తుండగా మరో కారును ఢీకొట్టారు. కేసు వివరాలను శంషాబాద్ రూరల్ పీఎస్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం... చేవెళ్ల మండలం ఆలూరు గ్రామానికి చెందిన కొండకల్ల పద్మజ, బుచ్చయ్య దంపతులు అదే ఊరికి చెందిన కమ్మెట విజయ్ గౌడ్ కు రూ.4 లక్షలు అప్పుగా ఇచ్చారు. డబ్బు తిరిగి ఇచ్చే సమయంలో వారి మధ్య గొడవ జరిగింది. దీంతో విజయ్‌గౌడ్ ఆమెపై పగ పెంచుకున్నాడు. పద్మజ భర్త బుచ్చయ్య మానసికంగా అస్వస్థతకు గురయ్యాడు. అతను ఒక వారం నుంచి శంషాబాద్ మండలం మల్కారం గ్రామ పరిధిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. 5 వ తేదీ మధ్యాహ్నం 1:30 గంటలకు ఆమె తన భర్తకు బట్టలు ఇవ్వడానికి అక్కడికి వెళ్ళింది. మధ్యాహ్నం 2 గంటలకు ఆమె ఆసుపత్రి నుండి బయటకు వచ్చి తన భర్తకు పండ్లు తీసుకు రావడానికి వెళ్ళగా ఆ సమయంలో కమ్మెట విజయ్ గౌడ్ వెంటనే వెంకటేష్,సాయితో కలిసి ఎర్టిగా కారులో ఆ ఆసుపత్రి గేటు- వద్దకు వచ్చి ఆమెను బలవంతంగా కారులోకి లాక్కెళ్లారు. విజయ్ గౌడ్ కారు నడుపుతున్నాడు. దారిలో ఆమె కారు నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించగా వారంతా ఆమెపై దాడి చేశారు. చంపేస్తామని బెదిరించారు. కారులో ఉన్న వ్యక్తులు ఆమెను చేతులతో కొట్టి, తీవ్ర పరిణామాలుంటాయని బెదిరించారు. ఆమె కారు నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుండగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్వాల్‌గూడ సమీపంలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు వద్ద ముందు వైపు వస్తున్న మరో వాహనాన్ని ఢీ కొట్టింది. ఫలితంగా పద్మజ తలపై, శరీరంలోని ఇతర భాగాలపై గాయాలయ్యాయి. వెంటనే ఎయిర్ పోర్ట్ పోలీసు సిబ్బంది వారిని మెరుగైన చికిత్స కోసం శంషాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. పైన పేర్కొన్న ముగ్గురు వ్యక్తులు ఆమెను కిడ్నాప్ చేయడానికి ఉద్దేశపూర్వకంగా ప్లాన్ చేసి వెంబడించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




# బీజేపీతో ఈసీ కుమ్మక్కు

మొదటి పేజీ తరువాయి

నిజమయ్యాయన్నారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరగడం వల్లే తాము ఓడిపోయామని ఆయన అన్నారు. మహారాష్ట్రలో ఐదు నెలల్లో 40 లక్షల ఓటర్లు నమోదయ్యారని ఆయన చెప్పారు. ఐదేళ్లలో నమోదైనవారికంటే ఐదు నెల్లో నమోదైన ఓటర్లే ఎక్కువగా ఉన్నారని ఆయన తెలిపారు. మహారాష్ట్రలో సాయంత్రం ఐదు గంటల తర్వాత విపరీతంగా సీసీఫుటేజీ అడిగినా ఈసీ ఇవ్వలేదని రాహుల్ అన్నారు. ఈ డేటాను ఈసీ ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. మహారాష్ట్రలో ఓట్ల చోరీ జరిగిందనే తమ అనుమానాలను మహారాష్ట్ర ఫలితాలు రుజువు చేశాయని ఆయన అభిప్రాయపడ్డారు. మహారాష్ట్రలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వ్యవధిలో కోటి మంది ఓటర్లు నమోదైన విషయాన్ని ఆయన గుర్తు చశారు. మహారాష్ట్రలో మొత్తం జనాభా కంటే ఎక్కువ ఓటర్లు నమోదయ్యారనిఆయన ఆరోపించారు. కర్ణాటకలో 16 ఎంపీ సీట్లు గెలుస్తామని తాము అంచనా వేశామని, కానీ తమ పార్టీకి 9 ఎంపీ సీట్లే దక్కాయని ఆయన చెప్పారు. బెంగుళూరు సెంట్రల్ పార్లమెంట్ సెగ్మెంట్ తో పాటు 7 చోట్ల అనుహ్యంగా ఓడిపోయామని ఆయన అన్నారు. బెంగుళూరు సెంట్రల్ లోని మహదేవ్ పూర్ అసెంబ్లీ స్థానంపై పరిశోధన చేసినట్టు రాహుల్ చెప్పారు. ఒక్క మహాదేశ్ పూర్ అసెంబ్లీలోనే బీజేపీకి 1,14,046 ఓట్ల మెజారిటీ వచ్చిందన్నారు. బెంగుళూరు సెంట్రల్ స్థానంలో తమ పార్టీ32 వేల ఓట్ల తేడాతో ఓటమి పాలైందని ఆయన అన్నారు.మహాదేవ్ పూర్ లో లక్షకు పైగా ఓట్ల చోరీ జరిగిందని ఆయన ఆరోపించారు. ఇక్కడ సుమారు 12 వేల మంది నకిలీ ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. అంతేకాదు 40 వేలకుపైగా ఓటర్లకు నకిలీ ఐడీలు, అడ్రస్‌లున్నాయన్నారు. ఒకే అడ్రస్ తో 10,452 ఓట్లున్నాయని ఆయన వివరించారు. అంతేకాదు 4,132 ఓట్లు తప్పుడు ఫోటోలతో ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఫామ్- 6 ను తప్పుగా వాడి 33,692 ఓట్లు వేశారని ఆయన తెలిపారు. ఒకే ఫోటోతో ఉన్న ఓటర్ల వివరాలను ఆయన మీడియా సమావేశంలో ప్రదర్శించారు.మహదేవ్ పూర్ లో 0 ఇంటి నెంబర్ తో వందల ఓట్లున్నాయన్నారు. ఒకే ఇంటి సంఖ్యతో 80 ఓటర్లున్న ఇళ్లు కూడా ఉన్నాయని ఆయన అన్నారు.ఈసీ డేటా ప్రకారమే ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలోనే ఇన్ని అక్రమాలు వెలుగు చూశాయని ఆయన అన్నారు. ఈ నియోజకవర్గంలో లక్ష ఓట్లు నకిలీవి, తప్పుడు చిరునామావేనని తమ పరిశోధనలో తేలిందని ఆయన వివరించారు. బీజేపీతో ఈసీ కుమ్మక్కైందని ఆయన ఆరోపించారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

**న్యూఢిల్లీ:** సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికకు భారత ఎన్నికల సంఘం తాజాగా గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. అధికారికంగా నామినేషన్ పక్రియను ప్రారంభించింది. నోటిఫికేషన్‌లోని వివరాల ప్రకారం నామినేషన్ల దాఖలు చేయడానికి ఆగస్టు 21 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేది ఆగస్టు 25గా నిర్ణయించారు. మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పార్లమెంటు- వర్షాకాల సమావేశాల మొదటిరోజే ఆకస్మికంగా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో అనివార్యంగా ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక జరగనుంది. రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ నిర్వహించే పరోక్ష ఎన్నికల ద్వారా ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్ జరుగుతుంది. ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఏ పార్టీ విప్‌కి కట్టుబడి ఉండనవసరం లేదు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు- సభ్యులు ఎన్నుకుంటారు. ఈ కారణంగా ఎన్‌డీఏ తన అభ్యర్థిని సులభంగా ఎన్నుకోగలదు. రెండు సభల ప్రస్తుత బలం 786. అభ్యర్థి గెలవడానికి 394 ఓట్లు- అవసరం. ఎన్‌డీఏకు లోక్‌సభలో 293 మంది ఎంపీలు, రాజ్యసభలో 129 మంది ఎంపీలు ఉన్నారు మొత్తం ఓట్ల బలం 422. ఇది ఉపరాష్ట్రపతి ఎన్నికకు అవసరమైన సంఖ్య కంటే అధికం.

# ట్రంప్ సుంకాల దెబ్బ

**న్యూఢిల్లీ:** ట్రంప్ సుంకాల దెబ్బకు బంగారం ధర మళ్లీ కొండెక్కి కూర్చుంది. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర ఒకేరోజు రూ.3,600 మేర పెరిగి రూ.1.02,620 వద్ద రికార్డు స్థాయికి చేరింది. బుధవారం నాటికి దిల్లీలో 10 గ్రాముల బంగారం రూ.99,020గా ఉందని ఆలిండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. సాయంత్రం 7 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లోనూ 10 గ్రాములు రూ.1.03 లక్షలు పలుకుతోంది. అమెరికా అధ్యక్షుడు టారిఫ్ ప్రకటనల నేపథ్యంలో మదుపర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు మళ్లిస్తున్నారు. దీంతో అంతర్జాతీయంగా పసిడికి డిమాండ్ పెరిగింది. ఆ ధరలను అనుసరించి దేశీయంగానూ పసిడి ధరకు రెక్కలొచ్చాయి. మరోవైపు వెండి ధర సైతం కిలోకు రూ.1500 మేర పెరిగి రూ.1.14 లక్షలకు చేరింది. అంతర్జాతీయ విపణి విషయానికొస్తే.. న్యూయార్క్ స్పాట్ గోల్డ్ మార్కెట్‌లో ఔన్సు 3,379 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 38.34 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ధర ఒక్కసారిగా పెరుగుదల వెనుక వాణిజ్య అనిశ్చితులే కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. భారత్‌పై అదనంగా అమెరికా 25 శాతం సుంకం విధించడంతో ఇరు దేశాల మధ్య వాణిజ్యం విషయంలో అనిశ్చితి నెలకొందని పేర్కొన్నారు. చిప్ దిగుమతులపైనా 100 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు దిగుతుండడంతో మరోసారి వాణిజ్య యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఇవి బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయని పేర్కొన్నారు.

## నకిలీ జిఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

### మూడు రాష్ట్రాల్లో ఇడి సోదాలు

**న్యూఢిల్లీ:** రూ.750 కోట్ల విలువైన 'నకిలీ' జిఎస్‌టి ఇన్వాయిస్‌ల జనరేషన్ కేసులో భాగంగా జార్ఖండ్, పశ్చిమబెంగాల్,మహారాష్ట్రల్లో గురువారం ఈడి సోదాలు నిర్వహించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద మూడు రాష్ట్రాల్లో సుమారు 12కి పైగా ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. జార్ఖండ్‌లో షెల్ సంస్థలు మరియు అనధికార ఆర్థిక మార్గాల్లో రూ.750 కోట్ల నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ జనరేషన్‌కు సంబంధించిన కేసు ఇది. ఈ కేసుకు సంబంధించిన కీలక సూత్రధారి శివకుమార్ దేవరాను ఈ ఏడాది మేలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనపై చార్జిషీట్ దాఖలు చేసినట్లు- ఆ వర్గాలు తెలిపాయి. మనీలాండరింగ్‌లో అనేక మంది వ్యక్తులు మరియు సంస్థల ప్రమేయం ఉన్నట్లు- సూచించే విశ్వసనీయ ఆధారాలతో ప్రస్తుతం సోదాలు చేపడుతున్నట్లు- ఆ వర్గాలు వెల్లడించాయి.

# రైతుల సంక్షేమమే మాకు ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి



ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాతో వాణిజ్యం, టారిఫ్‌ల అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. రైతుల సంక్షేమమే మాకు అత్యంత ప్రాధాన్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఎన్నటికీ రాజీపడబోం. అలా చేయడం వల్ల మేం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మాకు తెలుసు. రైతుల ప్రయోజనాలను కాపాడటం కోసం వ్యక్తిగతంగా ఎంత చెల్లించేందుకైనా నేను సిద్ధమే. భారత్ సిద్ధమే అని మోదీ వ్యాఖ్యానించారు. ఎం.ఎస్.స్వామినాథన్ గౌరవార్థం స్మారక నాణెం, స్టాంపును కూడా విడుదల చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు సహా భారతీయ వస్తువులపై సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌పై ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా దాన్ని 50 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. అంతకు ముందు ప్రకటించిన పాత 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఇక, కొత్తగా విధించిన అదనపు 25శాతంసుంకాలను ఈ నెల 27 నుంచి అమలు చేస్తామని ట్రంప్ ప్రకటించారు. ఈ టారిఫ్‌లతో భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం, తోలు ఉత్పత్తులపై వెంటనే ప్రభావం పడనుంది. ముఖ్యంగా రొయ్యలు, జంతు సంబంధ ఉత్పత్తులపై అదనపు భారం పడింది. మన దేశం నుంచి ఎగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు ఆమోదిస్తే.. దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం అయినందున.. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపునకు భారత్ ససేమిరా అంది. గతంలోనూ ఈ విషయంపై ఇరు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో అగ్రరాజ్యం ఆగ్రహించినట్లు తెలుస్తోంది. మరోవైపు, రష్యా నుంచి న్యూదిల్లీ చమురు కొనుగోలును కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌పై సుంకాలను రెట్టింపు చేసింది. ట్రంప్ టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలను భయపెడుతున్న సంగతి తెలిసిందే. తన మాట వినటం లేదన్న కోపంతో ఇండియాపై ఏకంగా 50 శాతం టారిఫ్‌లు విధించారు. రష్యాతో చమురు ఒప్పందాలు క్యాన్సిల్ చేసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ భారత్ మాత్రం తగ్గడం లేదు. ఈ క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ టారిఫ్‌ల విషయంలో ఓ క్లారిటీ- ఇచ్చారు. ట్రంప్ మతిపోయేలా సమాధానం ఇచ్చారు. మేము వెనక్కు తగ్గే అవకాశమే లేదు. మాకు రైతుల సంక్షేమమే ముఖ్యం. అదే మా ప్రధాన లక్ష్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల విషయంలో భారత్ ఎప్పుడూ వెనక్కు తగ్గదు. మాకు తెలుసు. దీని కారణంగా చాలా పెద్ద మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని. దానికి కూడా మేము సిద్ధమే. భారత్ కూడా సిద్ధమే అని మోదీ స్పష్టం చేశారు.

# ప్రధాని మోడీతో కమలహాసన్ భేటీ



**న్యూఢిల్లీ:** ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం చేసిన నటుడు కమలహాసన్ ప్రధాని నరేంద్ర మోదీని గురువారం కలిశారు. సంబంధిత ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. సమావేశంలోని ముఖ్యాంశాలు పంచుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీని కలవడం గౌరవంగా భావిస్తున్నా. తమిళనాడు ప్రజల ప్రతినిధిగా, కళాకారుడిగా ప్రధానికి కొన్ని అంశాలపై విజ్ఞప్తి చేశా. ప్రధానంగా.. కీళడి గురించి చర్చించా. తమిళ నాగరికత, తమిళ భాషను ప్రపంచ వ్యాప్తం చేయడంలో ప్రధాని మద్దతు కోరానని తెలిపారు. మక్కల్ నీది మయ్యం (ఎంఎన్‌ఎం) పార్టీ అధినేత కమల్.. రాజ్యసభ ఎంపీగా జులైలో ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. సినిమాల విషయానికొస్తే.. 'థగ్‌లైఫ్'తో ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చారు.

# జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

### పిటిషన్‌ను కొటటేసిన సుప్రీం ధర్మాసనం

### పార్లమెంట్‌లో అభిసంసనకు మార్గం సుగమం

**న్యూఢిల్లీ:** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తనపై నిర్వహించిన అంతర్గత దర్యాప్తు నివేదికను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. తాజాగా సుప్రీంకోర్టు నిర్ణయంతో పార్లమెంట్‌లో ఆయనపై అభిశంసన చేపట్టేందుకు మార్గం సుగమమైంది. జస్టిస్ వర్మను విధుల నుంచి తొలగించాలని నాటి సీజేఐ సంజీవ్‌ఖన్నా రాష్ట్రపతి, ప్రధానికి సిఫార్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా జస్టిస్ వర్మ పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, ఏజీ మాషితో కూడిన ధర్మాసనం వాదనలు విన్నది. అనంతరం జస్టిస్ వర్మ పిటిషన్‌ను సమర్థించలేమని తేల్చిచెప్పింది. తన ఇంట్లో భారీ మొత్తంలో లెక్కలో లేని సొమ్ము బయట పడిన కేసులో భారీ మొత్తంలో నగదు బయటపడటంతో ఆయన్ను తొలగించాలని సదరు నివేదిక సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ వర్మ పక్షాన వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ముకుల్ రోహత్గి హాజరయ్యారు. ఆయన అంతర్గత కమిటీ- విచారణలో పాల్గొన్న తీరు, ఆ తర్వాత అసలు కమిటీ సామర్థ్యాన్ని ప్రశ్నించడాన్ని తాము పరిగణనలోకి తీసుకొన్నట్లు- పేర్కొంది. ఆయన రిట్ పిటిషనే విచారణకు అనర్హమని తేల్చింది. నాటి చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా, ఆయన ఏర్పాటు-చేసిన అంతర్గత కమిటీ ఒక్క ఫొటోలు, వీడియోల అప్‌లోడ్ విషయంలో తప్పించి.. మిగిలిన అంశాల్లో చట్టాన్ని పూర్తిగా అనుసరించారని తేల్చిచెప్పింది. ఇక ఫొటో లు, వీడియోల విషయాన్ని జస్టిస్ వర్మ పిటిషన్ అభ్యంతరం చెప్పకపోవడంతో.. దానిని పట్టించుకోమని బెంచ్ పేర్కొంది. ఇక అదే సమయంలో జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ న్యాయవాది మాథ్యూ దాఖలు చేసిన ఓ రిట్ పిటిషన్‌ను కూడా కొట్టేసింది. ఈ ఏడాది మార్చి 14న దిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ- దీనిపై విచారణ జరిపి నివేదిక సమర్పించింది. అందులో.. డబ్బు బయటపడిన మాట వాస్తవమేనని నిర్ధరించింది. ఆ సొమ్ములున్న స్టోర్‌రూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబ సభ్యుల అధీనంలోనే ఉందని పేర్కొంది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు- వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటుంబసభ్యుల స్టోర్‌రూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని కమిటీ అభిప్రాయపడింది.

# జలవియంలోనే ఉత్తరకాశీ

### జాడతెలియకుండా పోయిన 50మంది

### ధారాలిలో హృదయవిదారక దృశ్యాలు



**డెహ్రాడూన్ :** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జలవిలయంతో తల్లడిల్లుతోంది. ఈ ప్రాంతంలో వరుసగా గురువారం కూడా భారీ వర్షాలు , ఆకస్మిక వరదలతో 50 మందికి పైగా జాడ తెలియకుండా పోయారు. ఇప్పటివరకూ 70 మందిని అతికష్టం మీద కాపాడి, సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు- సైన్యం అధికారులు తెలిపారు. పర్యావరణ , భౌగోళికపరంగా అత్యంత నాజూకుగా ఉన్న ఉత్తరకాశీలో మంగళవారం సంభవించిన విపత్తుతో ఇప్పటివరకూ కనీసం నలుగురు మృతి చెందినట్లు- నిర్ధారించారు. జాడ తెలియకుండా పోయిన వారి పరిస్థితి ఏమిటనేది తెలియడం లేదు. ప్రస్తుత పరిస్థితి గురించి అధికార గణం కూడా సరైన నిర్ధారిత సమాధానం ఇవ్వడం లేదు. దీనితో గల్లంతు అయిన వారి కుటు-ంబాలలో తీవ్ర స్థాయి నైరాశ్యం అలుముకుంది. పలు ప్రాంతాలలో భయానక పరిస్థితి మధ్య చిక్కుపడ్డ దాదాపు 65 మందిని హెలికాప్టర్ ద్వారా సురక్షితమైన మాత్లీ టౌన్‌కు తరలించినట్లు- అధికారులు తెలిపారు.

ఇక ఆకస్మిక వరదలతో పూర్తిగా కొట్టుకుపోయిన ఇక్కడి ధారాలి గ్రామంలో హృదయవిదారక పరిస్థితులు ఉన్నాయి. అక్కడ శిథిలాల కింద పలువురు చిక్కుపడి ఉండటం, చావు బతుకుల మధ్య కొట్టు-మిట్టాడం వంటి ఘటనలు జరిగాయి. దీనితో ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున అధునాతన రీతిలో ఉండే హెలికాప్టర్ తరలింపుల పరికరాలను పంపించారు. వీటి ద్వారా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యత్నిస్తున్నారు. అయితే పలు స్థాయిల్లో విరుచుకుపడుతున్న ఆకస్మిక వరదలతో సహాయక చర్యలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ఇక్కడి దుర్ఘటన గురించి తెలియగానే కేవలం పావుగంటలోనే తమ బలగాలు ధారాలి గ్రామానికి చేరాయని సైనికాధికారులు తెలిపారు. డెహ్రాడూన్‌కు 422 కిలోమీటర్ల దూరంలో ఉన్న మాత్లీ టౌన్ ముంపు ఇతరత్రా ముప్పునకు అతీతంగా ఉండటంతో బాధితులను అక్కడికి చేర్చే పక్రియ సైన్యం ద్వారా యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేశారు. ఇప్పుడు గల్లంతయిన వ్యక్తుల జాబితాలో పలువురు పౌరులు , తొమ్మండుగురు జవాన్లు , ఓ సైనికాధికారి, ఇతరత్రా సైనిక సిబ్బంది ఉన్నట్లు- వెల్లడైంది. పలు ప్రాంతాలలో ఏ క్షణంలో మెరుపు వేగపు వరదలు వచ్చిపడుతాయో అనే భయాలు వేటాడుతున్నాయి. గాయపడ్డ వారిని ఎక్కువగా డెహ్రాడూన్‌కు ముందుగా తరలించి వెంటనే అక్కడి నుంచి రిషికేశ్‌లోని ఎయిమ్స్‌కు పంపిస్తున్నారు. పలు ప్రాంతాలలో రహదారుల వ్యవస్థ ఛిన్నాభిన్నం అయింది. గంగోత్రిలో దాదాపు 200 మంది వరకూ యాత్రికులు చిక్కుపడ్డారు. వారికి సైన్యం , ఇండో టిబెటియన్ బార్డర్ పోలీసు (ఐటిబిపి) నుంచి అవసరం అయిన ఆహారం, ఆశ్రయం , వైద్య చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రాంతంలో లెఫ్టినెంట్ జనరల్ నవీన్ సచ్‌దేవ విలేకరుల సమావేశం ఏర్పాటు- చేసి పరిస్థితిని వివరించారు. తమ బలగాలు అహర్నిశలూ శ్రమించి బాధితులను కాపాడేందుకు యత్నిస్తున్నట్లు- తెలిపారు. ఈ ప్రయత్నాలలో తమ వారు పలు విధాలుగా కష్టాలకు గురైనా పౌరుల రక్షణకు ముందుకు సాగుతున్నట్లు- వివరించారు. పెద్ద ఎత్తున సహాయక చర్యలలో ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, ఆర్మీ , ఐటిబిపి, స్థానిక పోలీసు బలగాలు పాల్గొంటు-న్నాయి.

# నేతన్నకి భరోసా



మొదటి పేజీ తరువాయి

ప్రకటించారు. 'ఉచిత విద్యుత్ పథకం' ద్వారా రాష్ట్రంలో చేనేత మగ్గాలున్న 93 వేల కుటుంబాలకు, పవర్ లూమ్స్ ఉన్న 50 వేల కుటుబాలకు లబ్ధి చేకూరుతుంది. దీనికోసం ప్రభుత్వం ఏడాదికి రూ.190 కోట్లు- ఖర్చు అవుతుంది. నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ మొదలుపెట్టింది టీ-డీపీనే. 92,724 కుటు-ంబాలకు లబ్ధి కలుగుతోంది. సామాజిక పింఛన్లు రూ.4,000కు పెంచడం ద్వారా ఏడాదికి రూ.546 కోట్లు- కేవలం వీవర్స్ పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు. చేనేత కళాకారులను చూస్తుంటే తనకు చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భారతీయ శక్తి, సంస్కృతి, సాంప్రదాయానికి శతాబ్దాల క్రితమే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత మన నేత కార్మికులదేనని ప్రసంశించారు. 'ఆరుగజాల చీర అగ్గిపెట్టె-లో పెట్టగలిగే నైపుణ్యం మన చేనేత కళాకారుల సొంతం. అన్నదాత అన్నంపెడితే... నేతన్న మనకు నాగరికత నేర్పాడు. మంగళగిరి, ధర్మవరం, వేంకటగిరి, ఉప్పాడ, పెడన, చీరాల, పొందూరు, మదనపల్లి, నందవరం, కోడుమూరు, ఎమ్మిగనూరు ఒక్కో ప్రాంతానిది ఒక్కో ప్రత్యేకత. ఆనాడు పొందూరు ఖద్దరును గాంధీజీ మెచ్చితే... పెడన కళంకారీ ప్రపంచాన్నే ఆకట్టుకుంది. బ్రిటీష్ వారు మన నేతన్నలు నేసిన ఉత్పత్తులను ఇంగ్లండ్ తీసుకు వెళ్లి అక్కడ విక్రయించేవారు. స్వాతంత్య్ర ఉద్యమంలో ఖద్దరు వస్త్రాలు ధరించడం, నూలు వడకటం దేశభక్తికి నిదర్శనం' అని సీఎం వివరించారు. గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసిందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా తనకు మొదట గుర్తొచ్చేది చేనేత కార్మికుల సంక్షేమమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో చేనేత రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిపోయింది. ఆప్కో ద్వారా చేసే ఉత్పత్తులను కొనుగోళ్లను నిలిపేశారు. 2019కి ముందు నూలు, రంగుపై ఇచ్చే సబ్సిడీని ఎత్తేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు-గా చేనేత ఉత్పత్తులపై విధించే 5 శాతం జీఎస్టీని రీయింబర్స్ చేస్తాం. దీనికి ఏడాదికి రూ.15 కోట్లను ప్రభుత్వం భరిస్తుంది. రూ.5 కోట్లతో పొదుపు నిధి ఏర్పాటు చేస్తున్నాం. 5,386 మంది చేనేత కళాకారులకు దీనితో ప్రయోజనం చేకూరుతుంది' అని ముఖ్యమంత్రి

వివరించారు. ఎన్డీయే ప్రభుత్వం చేనేత కార్మికులకు అన్ని విధాలా అండగా ఉంటుందని, రాష్ట్రంలోని మాస్టర్ వీవర్లు, కళాకారులు ఉత్పత్తుల్లో రూ.1,375 కోట్ల టర్నోవర్ సాధించారని అన్నారు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు- చేస్తామని సీఎం ప్రకటించారు. 'చేనేత పరిశ్రమను ముందుకు తీసుకెళ్లాలనే తపన ఉన్న పారిశ్రామికవేత్త సుచిత్రా ఎల్లాను సలహాదారుగా పెట్టు-కున్నాం. వన్ ప్రొడెక్ట్, వన్ డిస్ట్రిక్ట్ కింద రాష్ట్రానికి వచ్చిన 9 అవార్డుల్లో 4 చేనేత రంగానికే వచ్చాయి. ఓఎన్‌డీసీ ద్వారా ఉత్పత్తుల మార్కెట్ విస్తరిస్తున్నాం. ఇప్పటికే 2 వేల చేనేత ఉత్పత్తులు ఓఎన్‌డీసీలో నమోదయ్యాయి. చేనేతకు చేయూతను ఇచ్చేందుకు నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ కింద 5 చోట్ల కొత్త హ్యాండ్లూమ్ క్లస్టర్లను ప్రారంభిస్తున్నాం. మంగళగిరి, వెంకటగిరి, ఉప్పాడ, శ్రీకాళహస్తి, రాజాంలో రూ.74 కోట్లతో ఈ క్లస్టర్ల ఏర్పాటు- జరుగుతోంది. వీటి ద్వారా 11,374 మంది చేనేత మహిళలకు లబ్ధి కలుగుతుంది' ముఖ్యమంత్ర వివరించారు. చేనేత వర్గాల ప్రయోజనం కోసం సత్యాగ్రహం చేసిన చేనేత సూర్యుడు ప్రగడ కోటయ్య జయంతిని ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. విజయవాడ-గుంటూరు జాతీయ రహదారిపై ఎన్నారై ఆస్పత్రి సమీపంలో ఏర్పాటు- చేసిన చేనేత సర్కిల్లో ప్రగడ కోటయ్య కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. టీ-డీపీకి, చేనేత కార్మికులకు మధ్య అవినాభావ సంబంధం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదినే నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సగం ధరకే చీర, ధోవతి ప్రవేశపెట్టి నేతన్నకు ఉపాధి కల్పించారని చంద్రబాబు గుర్తు చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మంది ఆధారపడి జీవిస్తున్న రంగం చేనేత రంగం. దాదాపు 1,22,644 కుటు-ంబాలు ఈ రంగంలో ఉన్నాయి. అధికారంలో ఉంటే మేలు చేశాను... ప్రతిపక్షంలో ఉంటే మీ తరపున పోరాటాలు చేశాం. 2014-2019 మధ్య రూ.110 కోట్లతో చేనేత కళాకారుల రుణాలు మాఫీ చేశాం. 55,500 మంది కార్మికులకు రూ.2 లక్షల చొప్పున రూ.27 కోట్ల రుణాలిచ్చాం. 90,765 కుటు-ంబాలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చాం. మరమగ్గాల కొనుగోలుకు 50 శాతం రాయితీ ఇచ్చి రూ.80 కోట్లు- ఖర్చు చేశాం' అని ముఖ్యమంత్రి వివరించారు. పార్టీ ఆవిర్భావం నుంచి మంగళగిరిలో టీడీపీ ఒకసారి మాత్రమే గెలిచిందని, అందుకే ఆలోచించి పోటీ- చేసే నియోజకవర్గం ఎంపిక చేసుకోవాలని గతంలో తాను లోకేష్‌కు సూచించానని సీఎం చంద్రబాబు వఅన్నారు. అయినా లోకేష్ మంగళగిరిలోనే పోటీ-చేసి మొదటిసారి 5 వేల ఓట్ల తేడాతో ఓడిన చోటే మళ్లీ 91 వేల మెజారిటీ-తో గెలిచారని అన్నారు. 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో 873 మంది నేతన్నల కోసం అత్యాధునిక రాట్నాలు ఇచ్చారు. వీవర్ శాల ఏర్పాటు-చేసి 20 మగ్గాలు పెట్టారు. 3 వేల కుటు-ంబాలకు బట్టలు పెట్టి పట్టాలు అందించారంటే అదీ పేదల పట్ల, చేనేతల పట్ల లోకేష్ చిత్తశుద్ధికి నిదర్శనం. పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్‌గా నందం అబద్దయ్య, డైరెక్టర్‌గా కందుల నాగార్జున, టీ-టీ-డీ బోర్డ్ మెంబర్‌గా తమ్మిశెట్టి జానకిదేవి, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్‌గా జనసేన నుంచి చిల్లపల్లి శ్రీనివాస్‌ను నియమించాం' అని అన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి వెనుకబడిన వర్గాలు తోడుగా ఉన్నాయి. బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఇస్తే... గత ప్రభుత్వం దాన్ని 24 శాతానికి తగ్గించింది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడే బిసిల కోసం ఆదారణ పథకాన్ని తెచ్చాం. 2014 తరువాత ఆదరణ 2 ద్వారా రూ.964 కోట్లు- పనిముట్లు- కోసం ఖర్చు పెట్టాం. త్వరలో ఆదరణ పథకం-3 తీసుకొస్తాం. బలహీన వర్గాలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ బాసటగా నిలుస్తుంది. బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు- బడ్జెట్‌లో కేటాయించాం. దేవాలయాల్లో పనిచేసే నాయిబ్రాహ్మణుల వేతనాలు రూ.25 వేలకు పెంచాం. సెలూన్‌లకు నెలకు 200

యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తాం. 40 వేల నాయిబ్రాహ్మణ కుటుంబాలకు లబ్ధి కలుగుతుంది. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించాం. బార్లలోనూ 10 శాతం రిజర్వేషన్లు కేటాయించాం. మత్స్యకారులసేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థికసాయం అందించాం. వడ్డెరల కోసం 10 శాతం క్వారీలు కేటాయిస్తాం. యాదవుల కోసం పాడి పరిశ్రమలో ప్రోత్సాహం అందిస్తాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో బీసీలకు 3 కిలోవాట్లకు రూ.98 వేలు సబ్సిడీ ఇస్తున్నాం. రాబోయే నాలుగేళ్లలో రూ.2 లక్షల కోట్లు- బీసీలకు ఖర్చుచేస్తాం. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు వచ్చేవరకూ పోరాడతాం' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం నాడు అడుగడుగునా బీసీలను అణగదొక్కిందని, అయినా ఆ ప్రభుత్వ బెదిరింపులకు బీసీలు ఏమాత్రం బెదరలేదని ముఖ్యమంత్రి అన్నారు. ప్రొద్దుటూరులో చేనేత వర్గానికి చెందిన నందం సుబ్బయ్యను, పల్నాడులో తోట చంద్రయ్యను కిరాతకంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ దుర్మార్గాలకు భయపడని బీసీల కోసం నా చివరి శ్వాస వరకు పనిచేస్తా. రాష్ట్ర టీ-డీపీ అధ్యక్ష పదవి, స్పీకర్ పదవి సహా పలు కీలక శాఖల మంత్రి పదవులను బీసీలకే ఇచ్చాం.' అని సీఎం అన్నారు.

## చేనేతలకు పెద్దపీట వేసిన చంద్రబాబు

### హామీ మేరకు మరమగ్గాలకు ఉచిత విద్యుత్
### మంగళగిరి సభలో మంత్రి సవిత

**మంగళగిరి :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేతలకు పెద్దపీట వేయటంతో 2014-2019 కాలంలో చేనేతలకు స్వర్ణయుగంగా గడించిందని మంత్రి సవిత అన్నారు. నందమూరి తారక రామారావు నుంచే చేనేతలను తెలుగు దేశం పార్టీ అక్కున చేర్చుకుందన్నారు. కానీ 2019-2024 మధ్యలో గత ప్రభుత్వం చేనేతల సంక్షేమానని పట్టించుకోకుండా రోడ్డున పడవేయటంతో చాలా సమస్యలు ఎదుర్కొన్నారని, చాలా మంది అత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు, యువ నేత నారా లోకేష్, పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఎర్పడిన వెంటనే చేనేతలను అక్కున చేర్చుకున్నారన్నారు. చేనేతల కుటుంబాలు ఎంతో కష్ట జీవులని, నూలు పోగులకు వస్త్రాలుగా తయారు చేసి మనుషుల మానాన్ని కాపాడుతున్నారన్నారని వారికి అవసరమైన అన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ నిరంతరం సూచనలు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు చేనేతలకు మగ్గాలు ఉన్న వారికి 200 యూనిట్లు-, మ-రమగ్గాలు ఉన్నవారికి 500 యూనిట్లు- ఉచిత విద్యుత్ ను అమలు చేయటం జరుగుతుందన్నారు. దీని వలన మగ్గాలు ఉన్న వారకి సంవత్సరానికి రూ.15,000 వరకు, మరమగ్గాలు ఉన్న వారికి రూ.30,000 వరకు ప్రభుత్వం అసరా అందింస్తుందన్నారు. చేనేత వస్త్రాలకు

మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాల కోసం ప్రతి నెల ఎగ్జిబిషన్లు, కార్పోరేట్ సంస్థలతో ఎంవోయులు ఏర్పాటు- చేస్తున్నామని, నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణ కార్యక్రమాలు, చేనేత క్లస్టర్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాల ద్వారాను చేనేత కుటుంబాలు లబ్ధి పొందుతున్నా యన్నారు. జాతీయ చేనేత దినోత్సవానికి మంగళగిరికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రాష్ట్ర ఉన్నత విద్య, ఐటీ- మరియు ఆర్టీజీఎస్ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత, చేనేత మరియు జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, గుంటూరు రేంజీ డీఐజీ సర్వశ్రేష్టి త్రిపాఠి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, శాసనమండలి సభ్యులు పంచుమూర్తి అనురాధ, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, చేనేత మరియు జౌళి శాఖ సలహాదారు సుచిత్ర ఎల్లా ,రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం ఛైర్మన్ నందనం అబద్ధయ్య స్వాగతం పలికారు. వీవర్ శాల వద్ద ఏర్పాటు- చేసిన చేనేత స్టాల్స్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించి, వీవర్ శాలలో చేనేత కార్మికులతో ముఖాముఖి గా సమావేశం అయ్యారు.

## పేదలకు మెరుగైన వైద్యం

### వేలకోట్లు ఖర్చుచేస్తున్నాం
### చెక్కుల పంపిణీలో మంత్రి పార్థసారథి

**నూజివీడు :** పేదల మెరుగైన వైద్యం కోసరం ప్రభుత్వం వేలకోట్లు కేటాయించిందని, అపత్కాలంలో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గం లో పట్టణానికి చెందిన ఏడు కుటుంబాలకు గాను, రూ,6,08,832లక్షలు,నూజివీడు మండలంలో 9 మందికి గాను, రూ,3,87,505.లక్షల, ఆగిరిపల్లి మండలంలో 12 మంది బాధిత కుటు-ంబాలకు, రూ,8,00147.లక్షల, ముసునూరు మండలంలో 11 మంది బాధిత కుటుంబా లకు రూ,7,19,545.లక్షల. చాట్రాయి మండలం లో 4 కుటు-ంబాలకు, రూ,3,50,061.లక్షల, ఇతర ప్రాంత వాసుల 3 కుటు-ంబాలకు, రూ,1,58,134.లక్షల విలువైన చెక్కులను,బాధిత కుటు-ంబాలకు అందజేసిన మంత్రివర్యులు. పలు కార్యక్రమంలో పాల్గొన్న



మంత్రి ఇటీ-వల వైద్యం చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆర్జి పెట్టు-కున్న 49మంది కుటుంబాలకు సుమారు, రూ:31లక్షల చెక్కులను బాధిత కుటుంభాలకు అందించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు వైద్యం చేయించుకొని బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకోగా నేడు బాధితులకు చెక్కులను అందజేశారు. గతంలో వైద్యం చేయించుకున్న వారు కూడా వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా మె-రుగైన వైద్యాన్ని సద్వినియోగం చెసుకోవలన్నారు. రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు,ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## కళాకారుల సృజనాత్మకతకు ఆలంబన.. చేనేత

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**అమరావతి :** చేనేత... మన దేశ సంస్కృతికి, స్వాతంత్య్ర ఉద్యమ భావనలకు, మన కళాకారుల సృజనాత్మకతకు ఆలంబనగా నిలిచిందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. మన దేశంలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే అసంఘటిత రంగాలలో చేనేత ఒకటి. ఈ రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఊతమిస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో చేనేత రంగానికి లబ్ధి చేకూరేలా నిర్ణయాలు తీసుకున్నాము. నేత మగ్గాలకు 200 యూనిట్లు-, మర మగ్గాలకు 500 యూనిట్లు- వరకూ ఉచిత విద్యుత్తు అందిస్తుంది. సొసైటీలనుచి ఆప్కో కొనేవాటికి జీఎస్టీపై 5శాతంరాయితీ అమలు చేయడంతోపాటు- త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు-కు నిర్ణయం తీసుకోవడమైందని అన్నారు. చేనేత రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటు-ంది. చేనేత వస్త్రాలు వినియోగం పెంచే దిశగా ప్రచార కార్యక్రమాలు పెంపొందిస్తాము. యువత వారానికి ఒకసారి చేనేత వస్త్రాలను ధరిస్తే ఆ రంగంపై ఆధారపడ్డవారికి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పవన్ సూచించారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యం



**విజయవాడ :** కడప జిల్లాలో రెండు జడ్పీటీ-సీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతోన్న వేళ.. దాడులు వ్యవహారం కాకరేపుతోంది.. అయితే, రాజ్ భవన్‌లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన వైసీపీ నేతల బృందం.. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వైసీపీ నేతలపై జరుగుతున్న దాడులపై గవర్నర్ కి ఫిర్యాదు చేశారు.. గవర్నర్ ను కలిసి ఫిర్యాదు చేసినవారిలో శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు- సత్యనారాయణ, వెలంపల్లి శ్రీనివాసరావు, ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, కల్పలతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఉన్నారు.. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతల వైఫల్యాలపై గవర్నర్ దృష్టికి తెచ్చాం.. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై జరిగిన దాడి ఘటనలను వివరించాం.. రమేష్ యాదవ్ పై విచక్షణా రహితంగా దాడి చేసి మట్టుపెట్టే ప్రయత్నం చేశారు.. గతంలో ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా జరిగాయా..? అని ప్రశ్నించారు.. అయితే, దాడులకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరాం అన్నారు.. గ్రామంలో పోలీసులు ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించటం వల్లే దాడి జరిగిందన్నారు.. కర్నూలు డీఐజీ ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడిన భాష చూస్తుంటే పోలీసులు ఎలా ఉన్నారో అర్థం అవుతుందన్న ఆయన.. రాష్ట్రంలో శాంతి భద్రతలపై దృష్టి పెట్టాలి.. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపించాలని కోరాం.. గవర్నర్ అన్ని విషయాలు విని సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా జరిగిన పలు పరిణామాలు ఇప్పటికీ ఎన్నికల కమిషన్‌కి కూడా ఫిర్యాదు చేశాం.. రాష్ట్రంలో ఎక్కడా పోలీసుల పర్యవేక్షణ లేదు అన్నారు బొత్స.. డీఐజీ మాట్లాడిన మాటలకు నిజంగా పోలీస్ సంఘం రియాక్ట్ అవ్వాలి.. అధికారం ఎప్పుడు ఒకే రకంగా ఉండాలి.. పగలు, రాత్రి ఉన్నట్లే అధికారం కూడా మారుతూ ఉంటు-ంది.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై విచక్షణా రహితంగా దాడి చేయటం సమంజసమేనా..? అని ప్రశ్నించారు. ఇలా చేస్తే వైసీపీ చేతులు ముడుచుకుని కూర్చుంటుంది అనుకుంటు-న్నారా..? వాళ్లవైపు నుంచి ఎలాంటి రియాక్షన్ రాలేదంటే కూటమి వాళ్లు చేసినట్లు- ఒప్పుకున్నట్లే కదా..? అని నిలదీశారు.. జడ్పీటీ-సీ ఎన్నికలు బాయ్ కాట్ చేసే పనైతే నామినేషన్లు ఎందుకు వేస్తాం..? ఏం జరిగిందని అందరూ చూసారు.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి పనులు తగదు.. లాస్ట్ ఎన్నికల్లో ఈవీఎంలు మేనేజ్ చేసుకుని గెలిచారు కదా..? ఇప్పుడు ఎన్నికల్లో నిజాయితీగా గెలవాలని సవాల్ చేశారు శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ..

## విశాఖలో విషాదం

### సిలిండర్ పేలి ఐదుగురు మృతి

**విశాఖపట్నం :** నగరంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఫిషింగ్ హార్బర్ సమీపంలో ఉన్న ఓ స్క్రాప్ దుకాణంలో గ్యాస్ సిలిండర్ ఒక్కసారిగా పేలడంతో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర దుర్ఘటనలో మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు తీవ్రతకు మృతుల శరీరాలు గుర్తుపట్టలేని విధంగా ఛిద్రమయ్యాయి. స్థానికులు అందించిన సమాచారం ప్రకారం, స్క్రాప్ దుకాణంలో వెల్డింగ్ పనుల కోసం వినియోగించే సిలిండర్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే పోలీసులు, సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను వెంటనే నగరంలోని కేజీహెచ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి స్పందించారు. ఆయన స్వయంగా కేజీహెచ్ ఆసుపత్రికి వెళ్లి, చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాణి మరియు ఇతర వైద్యులతో మాట్లాడి, బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ దుర్ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సిలిండర్ పేలుడుకు దారితీసిన కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు అన్ని కోణాల్లోనూ విచారణ జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి.

## పులివెందులలో ఉద్రిక్తత

**అమరావతి :** కడప జిల్లా పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రచారాల నేపథ్యంలో నిన్న టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య ఘర్షణ జరిగిన విషయం విదితమే. ఈ క్రమంలో వైసీపీ నేత వేముల రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు 25 మంది టీడీపీ నేతలు, కార్యకర్తలపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. పులివెందుల మండలం నల్లగొండవారిపల్లెలో ఎమ్మెల్సీ రమేశ్, తాను ఎన్నికల ప్రచారంలో ఉండగా టీడీపీ నేతలు కార్లతో గుద్ది, ఆపై కర్రలతో దాడి చేశారని వేముల రాము పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి సోదరుడు భరత్ రెడ్డితో పాటు మరో 24 మంది టీడీపీ నేతలపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. మరోవైపు టీడీపీ నేత ధనుంజయ చేసిన ఫిర్యాదు మేరకు వైసీపీ నేతలు వేముల రాము, హేమాద్రిలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. మరోపక్క, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారన్న అభియోగాలపై పది మంది వైసీపీ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. పులివెందుల ఎంపీడీఓ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంపీ అవినాశ్ రెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీశ్ రెడ్డి తదితరులపై కోడ్ ఉల్లంఘన కేసు నమోదు చేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ మహాపాదయాత్రను విజయవంతం చేయండి.

## చల్లా వెంకటేశ్వర్లు ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి.



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్...** రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు. ఈనెల 11వ తేదీ సోమవారం రోజున వెయ్యి స్తంభాల గుడి నుండి ప్రారంభమయ్యే తెలంగాణ ఆత్మగౌరవ మహాపాదయాత్రను విజయవంతం చేయాలని చల్లా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని. కాంగ్రెస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, డిమాండ్ చేస్తూ ఈ యాత్రను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఈ క్రింది డిమాండ్ ను నెరవేర్చాలని అన్నారు.

1. ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీ వేయాలి.
2. ప్రతి ఉద్యమకారునికి 250 గజాల స్థలం ఇవ్వాలి
3. జార[illegible]ండ్ తరహాలో నెలకు 25 వేల పెన్షన్స్ సౌకర్యం కల్పించాలి.
4. ఉచిత రైల్వే బస్సు సౌకర్యం కల్పించాలి.
5. పదివేల కోట్లతో ఉద్యమకారుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# పర్వతగిరి మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో ముందస్తు రాఖీ



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్ .** .పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణారెడ్డి రాఖీ పౌర్ణమి పండగ వలన విద్యార్థులలో సోదర భావం మరియు జాతీయ సమైక్యత చెప్పడం జరిగింది ఉపాధ్యాయులు ఈ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల AAPC చైర్మన్ జ్యోతి మరియు ఉపాధ్యాయులు సుభాషిని రామస్వామి నవీన్ కుమార్ కిషన్ సార్లు పాల్గొన్నారు

# బొంతపల్లి ఆలయం అభివృద్ధి సంపూర్ణ సహకారం

### ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి

### నూతన రాజగోపురం నిర్మాణ పనులకు శంకుస్థాపన

### 142 అడుగులు.. 9 అంతస్తులు.. 8 కోట్ల నలభై లక్షలు ఎందుకు భారీ రాజగోపురం నిర్మాణం



**పటాన్ చెరు(గుమ్మడిదల), ఆగస్టు 7, సమయం న్యూస్** :రాష్ట్రంలోనే ప్రముఖ శైవ క్షేత్రంగా పేరొందిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.దేవాలయం ఆవరణలో 8 కోట్ల 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 142 అడుగుల పొడవుతో 9 అంతస్తులతో నిర్మించ తలపెట్టిన రాజ గోపురం పనులకు గురువారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఘనమైన చరిత్ర కలిగిన బొంతపల్లి దేవస్థానం అభివృద్ధికి గత దశాబ్దికాలంగా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఆలయంలో రాజప్రకారంతోపాటు మూడు రాజగోపాలాలు సైతం నిర్మించడం జరిగిందని తెలిపారు. భక్తులు, దాతల సహకారంతో భవిష్యత్తు తరాలకు ఆలయ ప్రాశస్తిని తెలియజేసేలా రాజ గోపురం నిర్మించబోతున్నట్లు తెలిపారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజగోపురం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, ఆలయ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మాజీ చైర్మన్ భద్రప్ప, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పుర ప్రముఖులు, ఆలయ కమిటీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి పుట్టినరోజు వేడుకలు



**కంగ్టి 7ఆగస్ట్ (సమయం న్యూస్) :** కంగ్టి మండలం భీమ్రా గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచేందుకు,విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంచేందుకు విద్యార్థి శాలోమ్ రాజ్ పుట్టిన రోజు వేడుకలను విద్యార్థులు,పాఠశాల సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు.ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు సుమారు 40 మంది పుట్టినరోజును ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నూతన ఉత్తేజం కలుగుతుంది. హాజరు శాతం కూడా మెరుగుపడుతుందని ప్రధానోపాధ్యాయులు శ్రీలక్ష్మి తెలిపారు.పుట్టినరోజు వేడుకలను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో కేకు కట్ చేసి,పండ్లు, బిస్కెట్స్,చాక్లెట్ వంటివి పంచి పెట్టి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు స్వామి, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓ వలస పక్షి... మళ్ళీ సొంత గూటి వైపు చూస్తుందా?



**బాన్సువాడ (సమయం న్యూస్)** :తెలంగాణ రాజకీయాల్లో చలనం రేకెత్తించేలా కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గానికి పక్క నియోజక వర్గం నుంచి ఓ వలస వచ్చిన నాయకుడు ు మళ్ళీ పార్టీ మారే యత్నాల్లో ఉన్నారని విశ్లేషక వర్గాల్లో చర్చ సాగుతోంది. గతంలో తెరాసలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఈ నాయకుడు, అనంతరం బీజేపీ, ఆపై కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పుడు తిరిగి మొదటి గూటి వైపు అడుగులు వేయనున్నారని సంకేతాలు వినిపిస్తున్నాయి.ఆ దిశగా ఆయన అడుగులు పడుతున్నట్లు రాజకీయ వర్గం లో చర్చ బలంగా వినిపిస్తోంది.

### అవకాశవాద రాజకీయ దురంధరుడు...

కాంగ్రెస్ అధికారంలో ఉన్నా కూడా పార్టీ కార్యక్రమాల పట్ల ఆయన చూపుతున్న నిర్లక్ష్యం, బహిరంగంగా కొన్నిచోట్ల అసంతృప్తిని ప్రదర్శించడం వెనుక ఓ వ్యూహం దాగి ఉందని అనిపిస్తోంది. పార్టీలో తనకు తగిన ప్రాధాన్యం లేదన్న భావనతోనే , పార్టీ మారే ఆలోచన తోనే ఇటువంటి ప్రవర్తనలతో మైండ్ గేమ్ ఆడుతున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.

### గతం బజార్లో పెట్టి... గూటి మార్పునే మార్గంగా చూసేవా?

ఆయన గతం చూస్తే ు పార్టీల మార్పు అనేది ఓ అలవాటుగా మారినట్లే కనిపిస్తోంది. తన అవసరానికి తగిన సమయంలో, తాను నమ్మిన పార్టీని వీడి మరో పార్టీలోకి వెళ్లడం ఆయన ప్రత్యేకత. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని సొంత నియోజకవర్గ ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారనేది జగమెరిగిన సత్యం. ఇప్పుడు మళ్ళీ ఇదే కథ మళ్లీ రిపీట్ అవుతుందా? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి.

### తిరిగి అదే వేదికపై కూర్చునే యత్నం?

తాను రాజకీయంగా ఎదిగిన వేదిక ు బిఆర్ఎస్ వైపు మళ్ళీ మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. అక్కడ సరైన నాయకత్వం లేకపోవడం, ప్రాంతీయంగా ఖాళీ ఏర్పడటం... ఇవన్నీ కలిసి ఆయనకు తిరిగి అవకాశం కల్పించగలవనే లెక్కలతో ముందుకు సాగుతున్నట్టు అంటున్నారు.

### ఎన్నికలు ఇప్పట్లో లేవు... అయినా?

ఇప్పట్లో ఎన్నికలు లేని నేపథ్యంలో పార్టీ మారడమే అవసరమా? అనే ప్రశ్నలకు సమాధానం మాత్రం లేనిదే. అయినా కూడా పార్టీలో ఉండి వ్యతిరేక మాటలు, అసహనపు దిశగా చలనం కనిపించడమే... ఈ రాజకీయ వ్యూహానికి సంకేతం అంటున్నారు. ఇప్పుడే మారడం కాకుండా, అవసరమైన సమయంలో మారేలా మంతనాలు పూర్తయ్యాయని రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.అయితే తన కేడర్ ను కాపాడుకోవటానికి అడపాదడప బాన్సువాడ కు వచ్చి హడావిడి చేసి మళ్ళీ హైదరాబాద్ ఎగిరి పోవటం ఈ వలస పక్షి అలవాటయిపోయింది అని ఆయన వర్గీయులే చర్చించుకోవడం విశేషం..

మొత్తానికి... నాయకుడు ముందే వలస పక్షిలా రెక్కలు రెడీ చేసుకున్నట్టే కనిపిస్తున్నారు. గూటి ఎంచుకోవడంలో వ్యూహమే ఎక్కువ... విలువలు ఎంత ఉండబోతాయో చూడాల్సిందే!అయితే బి ఆర్ ఎస్ పార్టీ లోకి ఆ వలస పక్షి వస్తే తాము బయటకు వెళ్తాం అని ఇప్పుడు ఉన్న ఆ క్యాడర్ చర్చించుకుంటున్నట్లు సమాచారం...మరో వైపు కాషాయం వైపు కూడా చర్చలు చేస్తున్నట్లు సమాచారం.ఈ నియోజకవర్గం లో కాషాయ పార్టీకి బలమైన నాయకత్వం లేకపోవడం తో బీజేపీ కి వెళ్తే ఎలా ఉంటుంది అనే విషయం కూడా ఆలోచిస్తున్నట్లు సమాచారం....

# అమెరికా డాల్లాస్ లో సింగపురం ఇందిర గారికి ప్రత్యేక ఆహ్వానం





**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్** యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా(USA) దేశంలో టెక్సాస్ రాష్ట్రంలోని డల్లాస్ సిటీ లో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (IOC) వారు నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి సింగపురం ఇందిర మేడం గారిని వారితో పాటు వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఇందిరా గారికి వారు శాలువాలతో సన్మానించారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ స్థితిగతుల గురించి చర్చించుకున్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, రాష్ట్రంలో పార్టీ మరింత బలపడడానికి మరి ఇతర అంశాలపై మాట్లాడారు. తను ఇంచార్జిగా నిర్వహిస్తున్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై కూడా చర్చించారు.ఈ సమావేశం లో తాజా పరిస్థితులపై పార్టీ అధినేత శ్రీ మల్లికార్జున్ ఖర్గే, లోక్సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారిని కలిసి వివరించాలని నిర్ణయించారుఅదేవిధంగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (IOC) ఎల్లవేళలా అండగా ఉంటుందని సింగపురం ఇందిర మేడం గారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సౌత్ వెస్ట్ ప్రెసిడెంట్ గురుదేవ్ గారు,కన్వీనర్ నీరజ్ గారు,

సోషల్ మీడియా కోఆర్డినేటర్ అచ్యుత్ గారు,జనరల్ సెక్రటరీ రమణారెడ్డి గారు, కోశాధికారి కంచర్ల భగీరథ గారు,టిపిసిసి సభ్యులు సూర్యోదే రాహుల్ గారు,భాగ్యనగర్ వేణు గారు,శ్రీధర్ గారు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం... ముళ్ళపూడి సుధారాణి.





**శేరిలింగంపల్లి ఆగస్టు 7 సమయం న్యూస్, :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత వస్త్రాలు చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్నాయని అభిహార నుంచి వచ్చిన చేనేత నిపుణులు ముళ్ళపూడి సుధారాణి అన్నారు, గురువారం కొండాపూర్ లోని సి ఆర్ ఫౌండేషన్ లో ఏర్పాటు చేసిన చీరలు నేసే క్రమంలో చేనేత కార్మికుల నైపుణ్యతని,శ్రమని గురించి వివరించారు. ఆరోగ్యం, మన్నిక, అందం, సున్నితత్వం కలిగిన చీరలు మహిళల్ని ఆకట్టుకున్నాయి.చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సంక్షేమ కేంద్రం తరపున చేనేత వస్త్ర ప్రదర్శన జరిగింది.ముందుగా సంక్షేమ కేంద్రం విద్యార్థినులు వృద్ధాశ్రమ మహిళలు 100 మందికి పైగా ఊరేగింపుగా నినాదాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లారు, "చేనేతను కాపాడుకుందాం! చేనేత కార్మికులను ప్రోత్సహిద్దాం!!" అనే నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉష (అడ్వైజర్) పి. జె. చంద్ర శేఖర్ (సి ఆర్ ఫౌండేషన్ ఆఫీస్ బేరర్), డాక్టర్ ప్రతిభ, కల్పన జోషభట్ల (ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్), వంకా లక్ష్మి, ఆరుట్ల మమత,లలిత పాల్గొన్నారు.డాక్టర్ బి. వి విజయలక్ష్మి ,డాక్టర్ కూనంనేని రజని, డాక్టర్ అరుణ, మంజరి, మెహర్ ఫాతిమా, విజయ నర్సింగ్, జ్యోత్స్న కూడా హాజరయ్యారు.వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ ఉపాధి అని పిజె చంద్రశేఖర్ అన్నారు .చేనేత వస్త్రాలపై జిఎస్టి తొలగించాలని ప్రతిభ డిమాండ్ చేశారు. అనంతరం

లలిత వందన సమర్పణ చేశారు.

# గాజాలో ఇజ్రాయిల్ అమానుషం పై ఖమ్మంలో మహా నిరసన





**ఖమ్మం , ఆగస్టు 7 : ( సమయం న్యూస్ )** : అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ , మానవత్వాన్ని మంట కలుపుతూ పాలస్తీన దేశంపై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న నర మేధాన్ని , ముఖ్యంగా ఆ దేశంలోని గాజా ప్రాంతం లో పసిపిల్లలు , మహిళల పై చేస్తున్న అమానుష హత్య కృత్యం ను నిరసిస్తూ గురువారం ఖమ్మంలో వివిధ పార్టీలు , పలు ప్రజాసంఘాలు , మేధావులు , ప్రజాస్వామిక వాదులు, ఆలోచన పరులు , పాత్రికేయ సంఘాలు , న్యాయవాదులు , ఉద్యోగ , ఉపాధ్యాయ ,కార్మిక ,కర్షక ,విద్యార్థి, యువజన, మహిళా సంఘాలు ,కవులు ,కళాకారులు పాలస్తీనా సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో మహా నిరసన తెలిపారు. ఖమ్మం నగరంలోని పెవిలియం గ్రౌండ్ నుండి జిల్లా పరిషత్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ తలపెట్టి , ఇజ్రాయిల్ ప్రభుత్వ దమనకాండ తీరును అమెరికా ప్రభుత్వ మద్దతును ఖండిస్తూ , ఫ్ల కార్డులను చేత భూ నీ నినాదాలు చేశారు. ఇజ్రాయిల్ , పాలస్తీనా సమస్యల పట్ల ఏమాత్రం అవగాహన లేని పలువురికి ఇజ్రాయిల్ బి అమెరికా దేశాల రాజకీయం , తమ ప్రయోజనం కోసం ఎలాంటి అవమానియా దురాగాతలకు పాల్పడతారు అనే విషయాన్ని ఈ మహా నిరసన ర్యాలీ స్పష్టంగా అవగాహన పరిచింది.

# ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారానికి కృషి

జిల్లా కలెక్టర్




**ఖమ్మం, ఆగస్టు 7 : ( సమయం న్యూస్ ) :** ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలి అన్నారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి గురువారం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, సంబంధిత రెవెన్యూ అధికారులతో ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి 75 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిలో సాదా బైనామా కు సంబంధించి ఉన్న 49 వేల దరఖాస్తులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని అన్నారు. సాదా బైనామా మినహాయించి పెండింగ్ ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా ప్రస్తుత స్థితిగతులపై నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి దరఖాస్తు సంబంధించి నోటిసుల జారీ పూర్తి చేయాలని, రోజూ మండల స్థాయిలో కొన్ని దరఖాస్తుల పరిష్కారం పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏ నెల 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారం చేయడంలో మంచి పురోగతి సాధించాలని అన్నారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను తిరస్కరించే నేపథ్యంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులను వేగంగా పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో ఎక్కడా తప్పులు జరగడానికి వీలు లేదని అన్నారు. భూ భారతి దరఖాస్తులు పరిష్కారం అయ్యే వరకు రెవెన్యూ సిబ్బంది సెలవులు తీసుకోరాదని, ప్రతిరోజు రెవెన్యూ సదస్సులు దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి ఉండాలని, ఈ వివరాలు రోజు నోటిఫై చేసిన నమునాలో రిపోర్ట్ చేయాలని అన్నారు. అంతకుముందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తహసీల్దార్లతో సమీక్షిస్తూ స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు, డిప్యూటీ సీఎం ల సమయం తీసుకొని పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ర్యాండమైజేషన్ పద్ధతిలో కేటాయింపు చేయాలని అన్నారు. వివిధ దశలలో పురోగతిలో ఉన్న 655 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఏన్కూరు లో 40 ఇండ్లను లబ్ధిదారులు ఆక్రమించారని, దీనిపై నివేదిక అందించాలని తహసిల్దార్ ను అదనపు కలెక్టర్ ఆదేశించారు.

సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, జిల్లాలోని తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు

# నిఘా నేత్రాల నీడలో రామారం

గజ్వేల్ ఏసిపి నర్సింలు.

దాత దుర్గాప్రసాద్ సహకారంతో 10 కెమెరాలు ఏర్పాటు.



**రాయపోల్,ఆగస్టు7:** సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు దోహదపడతాయని గజ్వేల్ ఏసిపి నర్సింలు అన్నారు. గురువారం రాయపోల్ మండలం రామారం గ్రామంలో దాత కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దుర్గ ప్రసాద్ సహకారంతో గ్రామంలోని జనాలు అధికంగా సంచరించే ప్రధాన వీధులలో 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సిసి కెమెరాలను తొగుట సీఐ లతీఫ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏదైనా సంఘటన జరిగితే గుర్తించేందుకు సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయన్నారు. 100 మంది పోలీసులు ఒక సీసీ కెమెరాతో సమానమని, ఇటీవల జరిగిన సంఘటనలన్నీ సీసీ కెమెరాల ద్వారానే చేదించామన్నారు. గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన దాత దుర్గాప్రసాద్ ను గజ్వేల్ ఏసిపి నర్సింలు శాలువాతో ఘనంగా సన్మానించి,అభినందించారు. గ్రామంలో ఇలాగే మరి కొందరు ముందుకు వచ్చి మిగిలిన సిసి కెమెరాలు ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్సై మానస,పోలీస్ సిబ్బంది మాజీ సర్పంచ్లు హనుమంతు, మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్,మహేందర్ రెడ్డి,నర్సింలు, చెరుకు చంద్రా రెడ్డి, నల్ల యాదయ్య,వంజరి చంద్రం,ఉషిగారి స్వామి, సందీప్ రెడ్డి,నరేష్,బిచ్చంగారి యెల్లం,దుర్గయ్య,స్వామి,చిన్న సాయిలు,హనుమంత్ సతయ్య,భక్కొల్ల స్వామి,యువజన నాయకులు వడ్లకొండ ప్రవీణ్,తలారి మహేష్,కొత్తపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రీజినల్ రింగ్ రోడ్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలి



జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య

**సంగారెడ్డి ఆగస్టు7( సమయం న్యూస్). :** సంగారెడ్డి జిల్లా పరిధిలో నిర్మించబోయే రీజినల్ రింగ్ రోడ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య గురువారం అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వరకు. మొత్తం ఐదు ప్యాకేజీలుగా ఈ రహదారిని నిర్మించనున్నారు. దీని కోసం సంగారెడ్డి జిల్లా పరిధిలో భూమిని సేకరించాలని నిర్ణయించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జిల్లా అధికారుల నుండి రీజినల్ రింగ్ రోడ్డు భూ సకరణ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి, ఆందోల్ ఆర్డీవో పాండు, గజ్వేల్ మేనేజర్ నేషనల్ హైవే అథారిటీ మేనేజర్ శ్రీహరి, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్ల పెండింగ్ పనులను పూర్తి చేయాలి

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

పెండింగ్ పనులపై ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష



**నిజామాబాద్, ఆగస్టు 07 ( సమయం న్యూస్). :** జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీమ్గల్ మున్సిపల్ పట్టణాలలో డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంబంధించిన పెండింగ్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ అంకిత్ తో కలిసి విద్యుత్, మున్సిపల్ అధికారులు, ఆర్అండ్బి, హౌసింగ్, పంచాయతీ రాజ్ తదితర శాఖల ఇంజినీరింగ్ అధికారులతో డబుల్ బెడ్ రూం ఇళ్ల అసంపూర్తి పనులు, ఇతర పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్బన్ ఏరియాలలో పెండింగ్లో ఉన్న రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిధులు అందుబాటులో ఉన్నందున, విద్యుత్ కనెక్షన్లు, మంచినీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పన పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న కల్వర్టులు, రోడ్లు, వంతెనల పనులను వేగవంతంగా జరిపించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఒక్కో పని వారీగా పనుల ప్రగతిని కలెక్టర్ సమీక్షిస్తూ, అధికారులకు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, అంగన్వాడీ సెంటర్లు, పాఠశాలలో అదనపు తరగతి గదులు, టాయిలెట్స్ పనులు, అదనపు కలెక్టర్ల నివాస బంగ్లాలు ఇత్యాది భవన నిర్మాణాలు వేగంగా పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. న్యాయాధికారుల భవనాలకు, ఆర్ అండ్ బీ అతిథి గృహంకు మరమ్మతులు నాణ్యతతో చేపట్టి గడువు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. జీ జీ హెచ్ ఆసుపత్రిలో లీకేజీలు, ఫ్లోరింగ్, కిటికీల అద్దాల మరమ్మతులు కూడా వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులు కార్యస్థానాల్లో ఉంటూ పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. సమీక్షలో సంబంధిత శాఖల ఈ.ఈ లు, డీ.ఈలు, ఏ.ఈలు పాల్గొన్నారు.

# చేతిరాతే విద్యార్థి భవితకు చేయూత



**రాయపోల్ ఆగస్టు 07.:** చేతిరాతే విద్యార్థి భవితకు చేయూతనిస్తుందని ప్రముఖ చేతిరాత నిపుణుడు ఎజాస్ అహ్మద్ అన్నారు. రాయపోల్ మండలం రామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం చేతిరాత గుండ్రంగా ఎలా రాయాలి అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్థి దశలో అందంగా రాయడం వలన నేర్పించడం ఎంత అవసరం ఉందన్నారు. చేతిరాత మనిషి మనసును అదుపులో ఉంచుతుంది నిర్మాణాత్మకంగా ఆలోచింపజేస్తుందని. స్వయం క్రమశిక్షణను పెంపొందింప చేస్తుందని పేర్కొన్నారు .మనిషి అంతసందర్భానికి మనోజ్ఞమైన భాష్యం అది పాఠకుల హృదయాలు రంజింప చేస్తే సువర్ణ రసఝురీ అని ఒక కవి అన్నట్లు ఉపాధ్యాయులు అక్షర రమ్యతను చేజిక్కించుకొని విద్యార్థుల గుండె గరిసలో ఆణిముత్యాల సంపదను నింపి నిత్య విద్యకృషివలుడు కావాలని ఆయన ఆకాంక్షించారు. శ్రద్ధ ఆసక్తి పట్టుదల ఉండే ఆచార్యులు దేనినైనా సాధించవచ్చు తెలుగు హిందీ ఆంగ్లం మూడు భాషల అను మూడు భాషలపైన అందమైన చేతిరాతను విద్యార్థులకు ఎజస్ అహ్మద్ స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్ రెడ్డి మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దండియాల విమల గారు మరియు ఉపాధ్యాయులు రాజమండ్రి శ్రీరాములు వేణుగోపాల్ రెడ్డి యాదగిరి జ్యోతిలక్ష్మి సంపత్ చందు రవి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఇండ్ల పంపిణీకి ఏర్పాట్లు

బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్ల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు



హనుమకొండ ఆగస్టు7( సమయం న్యూస్).: హనుమకొండ బాలసముద్రం లోని రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్లను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలసముద్రంలోని రెండు పడక గదుల ఇండ్లను లబ్ధిదారులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేయనున్నామని, ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సిద్ధం చేయాలని అన్నారు. బ్లాక్ ల వారీగా తాగునీరు, విద్యుత్తు, శానిటేషన్ సమస్యలను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అదనపు పేర్లు నమోదు చేసుకున్న రేషన్ కార్డులు పంపిణీ






జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

ఆదిలాబాద్ ఆగస్టు07( సమయం న్యూస్). : అదిలాబాద్ రూరల్, అర్బన్, మావల, తలమడుగు, తాంసి మండలాల లబ్ధిదారులకు ఆడిషన్స్, నూతన రేషన్ కార్డుల పత్రాలను అందజేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్, బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో భాగంగా గురువారం అదిలాబాద్ రూరల్, అర్బన్, మావల మండలాల లబ్ధిదారులకు రెవెన్యు గార్డెన్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, శాసన సభ్యులు పాయల్ శంకర్ లు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు. తలమడుగు మండలం సుంకిడి రైతు వేధిక ఆవరణలో వన మహోత్సవం సందర్భంగా ఈత మొక్కలు నాటి, అనంతరం రైతు వేధిక లో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు రేషన్ కార్డుల పత్రాలను అందజేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్. ఈ సందర్భంగా అదిలాబాద్ రెవెన్యు గార్డెన్ లో మావల, అదిలాబాద్ రూరల్, అర్బన్ మొత్తం దరఖాస్తులు 8359 రాగా అప్రూవల్ అయినవి 6677, రిజెక్టెడ్ 399, mro పెండింగ్ 1283, DSO pending 229ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శాసన సభ్యులు మాట్లాడుతూ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం అని, ఇంకా రేషన్ కార్డులు రాని అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలనీ ఆన్నారు. రేషన్ కార్డు పై ఇచ్చే సన్న బియ్యం ఇంట్లో వాడుకోవాలని, బయట ఎవరికి అమ్మకూడదని , ఒకవేళ అమ్మినట్లు తెలిస్తే రేషన్ కార్డు రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఆన్నారు

# హైదరాబాద్ నగరానికి వరదల నుండి రక్షణగా స్టార్మ్ వాటర్ మాస్టర్ ప్లాన్

**• కోర్ అర్బన్ రీజియన్ కోసం**
**సమగ్ర ప్రణాళికకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**

**హైదరాబాద్, ఆగస్టు 7 ( సమయం న్యూస్):** నగర విస్తరణ, వాతావరణ మార్పుల వల్ల పెరుగుతున్న వరద ప్రమాదాలను తట్టుకుని ముందుకెళ్లేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. టీఎస్ మెట్రోపాలిటన్ ఏరియా & అర్బన్ డెవలప్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో, తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (TCUR) కోసం సమగ్ర స్టార్మ్ వాటర్ మాస్టర్ ప్లాన్ తయారీకి ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ మేరకు G.O.Rt.No.3911ను జారీ చేసింది.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC) ఈ ప్రణాళికను రూపకల్పన చేస్తుంది. అత్యాధునిక హైడ్రోలాజికల్, హైడ్రోడైనమిక్ మోడలింగ్ పద్ధతులతో రూపొందించబడే ఈ ప్లాన్, నగరాన్ని వరద భయాల నుండి కాపాడటమే కాకుండా, స్థిరమైన మౌలిక వసతుల అభివృద్ధికి దోహదం చేస్తుంది. స్టార్మ్ వాటర్ డ్రైనేజ్ << నెట్‌వర్క్‌కు జియో-రిఫరెన్స్ డిజిటల్ డేటాబేస్‌ను అభివృద్ధి చేస్తారు. ఇది వరదలపై వ్యూహాత్మక ప్రతిస్పందనకు దోహదపడుతుంది.

ప్రణాళికలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి:

□ డేటా సేకరణ, ధృవీకరణ: %LiDAR, GIS% తదితర ఆధునిక పద్ధతుల ద్వారా హైడ్రోలాజికల్, స్థలాకృతి డేటాను సేకరించి, నాణ్యత తనిఖీలు నిర్వహిస్తారు. స్టార్మ్-సీవర్ లింక్‌లను గుర్తించి వాటికి పరిష్కారాలు సూచిస్తారు.

□ వరద ప్రమాద అంచనా: 5%x%5మీటర్ల వరకు హై-రిజల్యూషన్ గ్రిడ్‌లతో 1D, 2D మోడలింగ్ ద్వారా ప్రస్తుత, భవిష్యత్ వరద దృశ్యాలను అంచనా వేస్తారు.

□ ప్రత్యేక కన్సల్టెంట్‌ల ఎంపిక: అర్హత కలిగిన సంస్థల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానించనున్నారు. టెండర్ ప్రక్రియ పారదర్శకంగా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

ఈ ప్రణాళిక ద్వారా హైదరాబాద్‌ను వరదలకు భద్రతగా మార్చడమే కాక, దేశంలోనే వరదలపై సమగ్ర ప్రణాళికలో GHMC ముందుగా నిలిచేలా చేస్తుందని అధికారులు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన ఈ చొరవ, వాతావరణ స్థిరత్వంతో కూడిన నగర అభివృద్ధికి మానదండిగా నిలుస్తుందని అంచనా.

# నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి భేష్

**రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్**
**డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ కితాబు**



**నిజామాబాద్ ఆగస్టు 06 ( సమయం న్యూస్).** నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి భేషుగ్గా ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ సెక్రటరీ, మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ జిల్లా యంత్రాంగం పనితీరును ప్రశంసించారు. ప్రత్యేకించి గడిచిన రెండు నెలల నుంచి ఇళ్ల నిర్మాణాలలో జిల్లా గణనీయమైన వృద్ధి సాధించిందని, రెండవ విడత ఇళ్ల మంజూరీ, గ్రౌండింగ్ లో ఆశించిన స్థాయి కంటే ఎక్కువ పురోగతి సాధించారని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డిని, సంబంధిత శాఖల అధికారులను అభినందించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వీపీ.గౌతమ్ బుధవారం నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి మండలం తిర్మన్ పల్లి, డిచ్పల్లి మండలం ఘన్ పుర్ గ్రామాలలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్దిదారులను కలిసి ఉచితంగా ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపులు, మేస్త్రీల చార్జీలు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా దశల నిర్మాణాలను బట్టి వెంటదివెంట బిల్లులు చెల్లిస్తున్నామని, త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై మున్సిపల్ కమిషనర్లు, ఎం.పీ.డీ.ఓలు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో హౌసింగ్ ఎం.డీ గౌతం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల క్షేత్రస్థాయి పరిస్థితి గురించి ఒక్కో మండలం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎం.డీ కి వివరించారు. జిల్లా వ్యాప్తంగా 19,306 ఇళ్ళను కేటాయించాలని లక్ష్యం కాగా, 17,291 ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. వాటిలో 9,360 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, 5,541 ఇండ్ల నిర్మాణాలు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని అన్నారు. వీటిలో 4,647 ఇండ్లు బేస్మెంట్ దశలో, 665 ఇండ్లు గోడల దశలో, 229 గృహాలు స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని తెలిపారు. ఆయా దశల నిర్మాణాలను పరిశీలిస్తూ, లబ్దిదారులకు వెంటవెంటనే బిల్లులు మంజూరు చేయడం జరుగుతోందని అన్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణం అందిస్తూ, నిర్మాణ పనులు చేపట్టేలా అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 2,637 మంది లబ్దిదారులకు రూ. 30.07 కోట్ల రుణాలు ఇప్పించామని, లబ్దిదారులను తామే రుణం కోసం సంప్రదిస్తూ, కొత్త వారికి మహిళా సంఘాలలో సభ్యత్వం కల్పిస్తూ రుణ సదుపాయం వర్తించేలా చొరవ చూపుతున్నామని అన్నారు. ఫలితంగా లబ్దిదారులు ఇంటి నిర్మాణాలకు ఆశించిన స్థాయిలో ముందుకు వస్తున్నారని తెలిపారు. అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తున్నప్పటికి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సుముఖంగా లేని వారి నుండి రాతపూర్వకంగా లేఖలు తీసుకుని, వారి స్థానంలో అర్హులైన ఇతరులకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వీ.పీ.గౌతమ్ మాట్లాడుతూ, అర్హులైన వారి పేర్లు ఇందిరమ్మ లబ్దిదారుల జాబితా నుండి రద్దు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా పూరి గుడిసెలు, పక్కా ఇల్లు లేని వారిని ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు హితవు పలికారు. ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకుని అర్హులైన లబ్ధిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని సూచించారు. అదే సమయంలో అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకుండా నిశిత పరిశీలన జరపాలని, ఈ విషయంలో ఎవరి ఒత్తిళ్లకు కూడా తలొగ్గకుడదని ఎం.డీ గౌతమ్ స్పష్టం చేశారు. ఇళ్ళ మంజూరీలో ఏ చిన్న తప్పిదం జరిగినా, అందుకు సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి ఇసుక సమస్య తలెత్తకుండా హౌసింగ్ అధికారులు తహసిల్దార్లు ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని ఉచితంగా ఇసుక టోకెన్లు అందించాలని, ప్రభుత్వం నిర్ణయించిన మేరకే రవాణా చార్జీలు వసూలు చేసేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. దీనివల్ల ఇంటి నిర్మాణంలో లబ్ధిదారుల పైన ఎక్కువగా ఆర్థిక భారం పడకుండా ఊరటను అందించినట్లు అవుతుందని అన్నారు. కంకర, ఐరన్, సిమెంటు, ఇటుకలు ఇతర సామాగ్రి నిర్ణీత ధరలకే లబ్దిదారులకు అందించేలా మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ చర్యలు తీసుకోవాలని, మేస్త్రీలు నిర్ధారిత రుసుమును మాత్రమే నిర్మాణ చార్జీల కింద తీసుకునేలా చూడాలన్నారు. ఇందిరమ్మ బిల్లుల చెల్లింపులకు ఎలాంటి నిధుల కొరత లేదని, వారం వారం లబ్దిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతోందని గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో తలెత్తున్న సాంకేతిక సమస్యలను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరిగిందని అన్నారు. బ్యాంకు అకౌంట్ నెంబర్, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్, పేర్ల నమోదు వంటి వాటిలో తప్పిదాల కారణంగా బిల్లుల చెల్లింపులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉండడంతో ఆధార్ కార్డు ఆధారంగా చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. లబ్దిదారుల ఆధార్ కార్డు లింక్ అయి ఉన్న బ్యాంకు ఖాతాలోకి బిల్లు మొత్తం జమ అవుతుందని, వచ్చే వారం రోజులలోపు ఈ ప్రక్రియ అమలులోకి రానుందని ఎం.డీ గౌతమ్ వెల్లడించారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల వివరాలను ప్రధాన మంత్రి ఆవాస్ పోర్టల్ లో వెంటవెంటనే అప్లోడ్ చేయాలని, జియో ట్యాగింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్బన్ ప్రాంతాలలో రెండు పడక గదుల అసంపూర్తి నిర్మాణాలను చేపట్టేందుకు, మౌలిక సదుపాయాల కల్పన కోసం అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టికి వచ్చిన పలు సాంకేతిక ఇబ్బందులను ఎం.డీ దృష్టికి తేగా, వాటిని తక్షణమే పరిష్కరిస్తామని అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అభయహస్తం కాలనీలో 4.32 ఎకరాల ప్రభుత్వ స్థలంలో జీం3 విధానంలో ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించి లబ్దిదారులకు అందించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ, ఇందిరమ్మ లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా కృషి చేయాలని హౌసింగ్ ఎం.డీ గౌతమ్ సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావి, జెడ్పి సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, హౌసింగ్ జిల్లా పీ.డీ పవన్, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ ఈ.ఈలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీఓలు, హౌసింగ్ ఏ.ఈలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ప్రజా పాలన

**మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**





మెదక్ ఆగస్టు07,( సమయం న్యూస్). :కనీసం ఒక్క రేషన్ కార్డు కూడా ఈయన చరిత్ర గత ప్రభుత్వానిది . ఎమ్మెల్యే

ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్న అర్హత గల వారికి రేషన్ కార్డులు మంజూరి కలెక్టర్ పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ప్రజా పాలన సాగుతుందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.గురువారం చిన్న శంకరంపేట మండలంలో రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

కనీసం ఒక్క రేషన్ కార్డు కూడా ఈయన చరిత్ర గత ప్రభుత్వానిది అని ఎద్దేవా చేశారు. ప్రతి పేదవారికి రేషన్ కార్డు ద్వారానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తదనుగుణంగా ప్రభుత్వం గొప్ప ఆలోచనతో నూతన రేషన్ కార్డులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.గత పాలకులు అభివృద్ధిని విస్మరించారని 10 సంవత్సరాల కాలంలో చేయని అభివృద్ధి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా నిరుపేదలకు కలగా మిగిలిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని శంకరంపేట మండలంలో 846 నూతన ఆరభద్రతా కార్డులు మంజూరు చేయడం జరిగిందని 18 57కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేశామన్నారు. ఆహార భద్రతా కార్డుల జారి నిరంతర ప్రక్రియని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు

# ఆహార భద్రత చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి.

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.**

**సూర్యాపేట ఆగస్టు7( సమయం న్యూస్). :** సూర్యాపేట జిల్లాలో ఆహార భద్రత చట్టాన్ని ఇంకా పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు గురువారం సూర్యాపేట జిల్లాలో ఫుడ్ కమిషన్ పర్యటన సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, అదనపు కలెక్టర్ పి. రాంబాబు తో కలిసి సమీక్షించారు. సూర్యాపేట జిల్లాలో ఆరోగ్యం, స్కూల్స్, హాస్టల్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ఇక్కడ ఆహార భద్రత చట్టాన్ని బాగా అమలు చేస్తున్నారని, ఇలాగే ఇతర జిల్లాల్లో అమలు చేస్తే తెలంగాణ ఆహార భద్రత చట్టం పూర్తిగా అమలు చేసిన వారం అవుతామని, పేదరికం పోవాలంటే చదువు ముఖ్యమని అన్నారు. రేషన్ షాపులలో డీలర్లు వేయింగ్ విషయంలో ఇబ్బందులు వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అంగన్వాడి కేంద్రాలలో ఎగ్స్, పాలు, బాలామృతం అట వస్తువులు, సక్రమంగా సరఫరా చేయాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో, రెసిడెన్షియల్ స్కూళ్లలో పూర్తి స్థాయిలో ఆహార భద్రత చట్టాన్ని అమలు చేస్తున్నామని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం అందించడం జరుగుతున్నదని, అంగన్వాడి కేంద్రాలలో గుడ్లు, పాలు, బాలామృతం సక్రమ సరఫరా అమలు చేస్తామని, స్కూల్స్, రెసిడెన్షియల్ హాస్టల్స్ లో హిమోగ్లోబిన్ పర్సంటేజ్, తదితర పరీక్షలు చేయించడం జరుగుతున్నదని తెలిపారు. తదుపరి ఫుడ్ కమిషన్ చైర్మన్ ను, కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ సమీక్షా సమావేశానికి ఫుడ్ కమిషన్ సభ్యులు ఆనంద్, శారద, భారతి, జ్యోతి, డి ఆర్ డి ఏ పి డి వి. వి. అప్పారావు, సంక్షేమ శాఖల అధికారులు దయానంద రాణి, శంకర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, ఎంఈఓ లు, హెడ్మాస్టర్లు, హాస్టల్ సంక్షేమ అధికారులు, తదితరులు హాజరయ్యారు

# తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం

**జిల్లా కలెక్టర్ విజయేందిర**
**పాత పాలమూరు అర్బన్ హెల్త్ సెంటర్ లో తల్లి పాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం**

**మహబూబ్ నగర్ ఆగస్టు7( సమయం న్యూస్). :** తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిఅన్నారు. గురువారం తల్లిపాల వారోత్సవాల లో బాగంగా పాత పాలమూరు అర్బన్ హెల్త్ సెంటర్ లో నవోదయ నర్సింగ్ కాలేజి విద్యార్థినిలు నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిశువు ఆరోగ్యానికి తల్లి పాలు ఎంతో శ్రేష్ఠమని అన్నారు.ఫ్యామిలీ హెల్త్ సర్వే ప్రకారం అప్పుడే పుట్టిన శిశువు కు కేవలం 40 శాతం తల్లులు మాత్రమే తల్లి పాలు ఇవ్వడం జరుగుతుందని,ఇది తీవ్రమైన విషయంగా భావించాలి అన్నారు.బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పాలు పట్టాలితల్లి పాలే శిశువులకు మొదటి ఆరు నెలల వరకు ఉత్తమమైన ఆహారం. 50 శాతం మంది తల్లులు మొదటి ఆరు నెలలు తల్లి పాలు ఇవ్వడం లేదని తెలిపారు తల్లి - బిడ్డ ఆరోగ్యానికి కానీసం 6 నెలల వరకు కేవలం తల్లి పాలు పట్టాలితల్లి పాలల్లో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయి. తల్లి పాల వల్ల శిశువులకు రోగనిరోధక శక్తి పెరుగుతుంది, అంటువ్యాధుల నుండి రక్షణ లభిస్తుంది. తల్లులు కూడా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తల్లి పాలు ఎంతో అవసరం. ప్రభుత్వాలు , ఆరోగ్య సంస్థలు తల్లి పాల ప్రాముఖ్యతను తెలియజేయడానికి, తల్లి పాల సంస్కృతిని ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో నర్సింగ్ విద్యార్థినిలు,తల్లులు పాల్గొన్నారు.అనంతరం పాత పాలమూరు లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ముగ్గు పోసుకున్న లబ్ధిదారు చిత్ర తో మాట్లాడి ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ తదితరులు ఉన్నారు

# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలిసిన భైంసా సబ్ కలెక్టర్.



**నిర్మల్ ఆగస్టు7( సమయం న్యూస్). :** గురువారం భైంసా సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అజ్మీరా సంకేత్ కుమార్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పుష్పగుచ్ఛన్ని అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు ఇరువురు జిల్లా స్థితిగతులపై చర్చించారు.

# బాలసరస్వతి నగర్ లో ఇంకుడు గుంతల పనులను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్

**మల్కాజిగిరి ఆగస్టు7( సమయం న్యూస్). :** ఈ రోజు మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ బాలసరస్వతి నగర్ లో అధికారులతో కలిసి పర్యటించడం జరిగింది.

ఈ సందర్బంగా వర్షపు నీటి భూమి లోకి పంపి భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంత పనులను ప్రారంభించడం జరిగింది.

డివిజన్ పరిధిలో దాదాపు 11 లక్షల రూపాయలతో పూర్తి పనులు చేపట్టనుండగా దాదాపు 50 వేల రూపాయలతో బాలసరస్వతి నగర్ లో ఇంకుడు గుంత చెయ్యనున్నారు.ఈ సందర్బంగా పలు సమస్యలను ప్రజలు కార్పొరేటర్ శ్రవణ్ దృష్టికి తేవడం జరిగింది.ముక్యంగా గుర్తు తెలియని వ్యక్తులు చెత్తను రోడ్ల పై పడేసి వెళ్తున్నారని అన్నారు. వెంటనే స్పందించిన శ్రవణ్ అక్కడ సూచన బోర్డు ఏర్పాటు చేసారు.స్ట్రీట్ లైట్స్ సమస్యను చెప్పగా ఎలక్ట్రికల్ ఏ.ఈ వెంకటేష్ ను పరిష్కరించాలని సూచించడం జరిగింది.

పోలీస్ పెట్రోల్ ను పెంచాలని ఎస్. ఐ శంకర్ ను చరవాణి ద్వారా కోరడం జరిగింది.బాలసరస్వతి నగర్ లో నాలా పనులను పూర్తి చేసినందుకు కాలనీ వాసులు కార్పొరేటర్ శ్రవణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు.

ఈ కార్యక్రమం లో డి.ఈ మహేష్, ఏ.ఈ నవీన్, AMOH మంజుల, సానిటరీ సైపెర్వైసోర్ శ్రీనివాస్, SFA గిరి, ప్రవీణ్ యాదవ్,షాలిని, నరేష్, అనురాధ, వెంకట్, సుభద్ర, శ్రీనివాస్, రవి, సుబ్బారావు మరియు పెద్ద ఎత్తున కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బాల సదనం లోని పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి , ఆగస్టు-07( సమయం న్యూస్). :** బాల సదనం పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి మండలం చందంపల్లి బస్తి దావాఖానా, బాల సదనం, రంగంపల్లి లోని సఖి సెంటర్, ఓదెల మండలంలోని కొలునూరు పి.హెచ్.సి. ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,హాబస్తీ దావాఖానాలో ఔట్ పేషెంట్ సేవలు బాగా జరగాలని అన్నారు. డెంగ్యూ, మల్లేరియా ఇలాంటి వ్యాధి లక్షణాలు గలవారికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. బాల సదనంలోని పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పిల్లవాడు పాఠశాలలకు వెళ్లేలా చూడాలని, పిల్లల విద్యా ప్రమాణాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, చదువులో ముందు ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సఖి కేంద్రం ను ఆశ్రయించిన గృహహింస, ఫోక్సో కేసు, వివిధ సమస్యల్లో ఉన్న బాధితులను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని అన్నారు. పోలీసు అధికారులతో సహకరించుకుంటూ ప్రతి కేసు సత్వరంగా పరిష్కారం అయ్యేలా చూడాలని అన్నారు. అనంతరం ఓదెల మండలం కొలనూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని, గర్భిణీ మహిళలకు ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ 100 శాతం చేయాలని, పి.హెచ్.సి లో పైకప్పు మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, పీ.హెచ్.సి. డాక్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలి .

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ ఆగస్టు 7 సమయం న్యూస్). :** గురువారం ఆమె పీఏ పల్లి మండలం దుగ్యాలలోని తెలంగాణ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, డైనింగ్, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. వంట గదిలో వంట వండేందుకు ఇంకా కట్టెల పొయ్యిని ఉపయోగిస్తుండడాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎల్పీజీ కనెక్షన్ కు దరఖాస్తు చేయాలని సూచించారు.వంట పదార్థాలపై ఎలాంటి పురుగులు, దోమలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,మూతలు ఉంచాలని, భోజనం పూర్తి నాణ్యతగా వండి వడ్డించాలని, ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య లోపం, ఆహారం కలుషితం వంటి కారణాలవల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకూడదని తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, అంతేకాక పరిసరాలు సైతం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పాఠశాల ప్రిన్సిపాల్ ను, ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులకు వివిధ అంశాలపై పాఠాలు చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, మండల స్థాయి అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ఆగస్టు 7( సమయం న్యూస్). :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి రోగులతో ఆసుపత్రిలో అందిస్తున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు మందుల నిల్వలను అందుబాటులో ఉంచి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. కర్ణపేట గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని, ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి చారించాలని తెలిపారు. లింగాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహారం నాణ్యత, సదుపాయాల వివరాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు. గ్రామంలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను పరిశీలించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ప్రతి రోజు ఇంటింటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వనమహోత్సవం కార్యక్రమం కొరకు అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని, సకాలంలో మొక్కలకు నీటిని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. ధర్మారావుపేట గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని, బిల్లులు త్వరగా మంజూరు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదల కొరకు ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. ద్వారక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అధికారులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# H-CITI ,SNDP పనులను వేగవంతం చేయాలి

- GHMCకమిషనర్ RV కర్ణన్
- ప్రాజెక్ట్ పనులను వేగిరం చేసేందుకు ghmc డిజైన్ టీమ్ ను బలోపేతం చేస్తాం




హైదరాబాద్, ఆగస్టు 7, ( సమయం న్యూస్).: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC) పరిధిలో చేపడుతున్న H-CITI ,SNDP పనులను వేగవంతం చేయాలని కమిషనర్ RV కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. GHMC హెడ్ ఆఫీస్‌లో గురువారంకమిషనర్ RV కర్ణన్ హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (H-CITI) ప్రాజెక్టులు , స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (SNDP) ఫేజ్-II పనులకు సంబంధించిన భూసేకరణ పైసూపరింటెండింగ్ ఇంజనీర్లు (SE), ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (EE), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (DEE), మరియు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల (AEE) తో సమీక్ష సమావేశం నిర్వహించారు

ఇంజనీరింగ్ అధికారులు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ల ద్వారా ప్రాజెక్ట్‌ల వారీగా పురోగతిని కమిషనర్ కు వివరించారు.ప్రతి ప్రాజెక్ట్ ప్రస్తుత పురోగతి, , భూసేకరణ ఖర్చులు, యుటిలిటీ షిఫ్టింగ్ సవాళ్లు, ఆన్-గ్రౌండ్ సమస్యలను కమిషనర్ అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. H-CITI ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు.పనులు వేగంగా పూర్తి చేసేందుకు, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను పరిష్కారం అయ్యేందుకు వారంలో ఒకరోజు జోనల్ పరిధిలో టౌన్ ప్లానింగ్,ఇంజనీరింగ్ అధికారుల తో సంబంధిత జోనల్ కమిషనర్ సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. నగర స్టార్మ్‌వాటర్ డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయడం, వరదలను తగ్గించడం కోసం ఉద్దేశించిన SNDP పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. H-CITI ,SNDP పనులకు సంబంధించిన డిజైన్ లను Ghmc డిజైన్ టీమ్ తోనే ఖరారు చేసుకోవాలన్నారు. ప్రైవేట్ కన్సల్టెంట్ ల పై ఆధారపడడం తగ్గించాలన్నారు. IIT , NIT వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో ప్రత్యేక కోర్సు చేసినా వారుGHMC లో ఇంజనీర్లు గా అపాయింట్మెంట్ అయినా వారిని గుర్తించి ప్రాజెక్ట్ డిజైన్ ప్రక్రియలలో చురుకుగా పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని సి ఈ అడ్మిన్ ను ఆదేశించారు. GHMC డిజైన్ టీమ్ బలోపేతానికి కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామనీ కమిషనర్ కర్ణన్ పేర్కొన్నారు.సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, చీఫ్ ఇంజనీర్ రత్నాకర్, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ రాము నాయకు, లేక్స్, ఎస్ ఎస్ ఎన్ డి పి చీఫ్ ఇంజనీర్ జ్యోతిర్మయి ఎస్ ఈ లు పి వి రావు, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఇతర ఇంజనీరింగ్ సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మునగ సాగు ద్వారా ఆదాయవృద్ధికి మోడల్ గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

- ఉదాహరణగా మైలారం రైతు జమీల్ సక్సెస్ స్టోరీను వివరించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- అభినందించిన కేంద్రస్థాయి అధికారులు




న్యూఢిల్లీ ఆగస్టు07( సమయం న్యూస్) : ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో గురువారం నిర్వహించిన “ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ బ్లాక్స్”పై జాతీయ స్థాయి సెమినార్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సాగుతున్న మునగ (మోరింగా) సాగు గురించి వివరించారు.భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణలో అతిపెద్ద జిల్లా కాగా, 50% కంటే ఎక్కువ భాగం అడవులతో కప్పబడినది. సుమారు 37% జనాభా గిరిజన సమాజానికి చెందినది. భౌగోళికంగా కలిపి ఉన్న భూములు, సమృద్ధిగా వర్షపాతం ఉన్నా, సాగు నీరు అందుబాటు తక్కువగా ఉంది. రైతులు ముఖ్యంగా పత్తి, మొక్క జొన్న వంటి పంటలు సాగు చేస్తూ తక్కువ ఆదాయం పొందుతున్నారు. పత్తిలో ఎకరాకు సగటున రూ.15,000 మరియు మక్కలో రూ.30,000 మాత్రమే లాభం వస్తోంది.ఈ నేపథ్యంలో రైతుల ఆదాయం పెంచే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం మునగ సాగును ప్రోత్సహించడం ప్రారంభించింది. టీఎన్ఏయూ (కోయంబత్తూర్) మరియు స్థానిక వ్యవసాయ కళాశాల (అశ్వారావుపేట) నిపుణులతో సంప్రదించి, కరపత్రాల (పాంఫ్లేట్స్ ) ద్వారా రైతులకు సమాచారం అందించేయడంతో ఎన్ఆర్ఈజీఎస్ వంటి పథకాల సహాయంతో చిన్న, సన్నకారు రైతులు ఖర్చు లేకుండానే మునగ సాగు ప్రారంభించగలుగుతున్నారు.

**మునగ సాగు ఆదాయ విశ్లేషన**

ఒక ఎకరాలో సుమారు 1000 మొక్కలు ఉంటాయి. కనీసం ఒక్కో మొక్కకు 100 కాయలు వచ్చినా, వాటిని రూ.2 ధరకు విక్రయిస్తే రూ.2 లక్షల ఆదాయం పొందవచ్చు. ఆకుల విక్రయంతో అదనంగా రూ.20,000 లాభం వస్తోంది.ఈ ఆదాయంతో రైతులు కూరగాయల సాగు, నాటు కోడి పెంపకం, చేపల చెరువులు వంటి అనుబంధ కార్యకలాపాలను చేపడుతూ ఏకీకృత వ్యవసాయ విధానానికి మారుతున్నారని పేర్కొన్నారు.జిల్లాలో ఇప్పటివరకు సుమారు 415 ఎకరాల్లో మునగ సాగు ప్రారంభమైందని, ఇందులో 100 ఎకరాల్లో మునగను ప్రధాన పంటగా, 300 ఎకరాల్లో అంతర పంటగా సాగుచేస్తున్నారని పేర్కొన్నారు ఈ సందర్భంగా మైలారం గ్రామానికి చెందిన రైతు జమీల్ కథను కలెక్టర్ ఉదాహరణగా వివరించారు: “మునగ ఆకులతో కోళ్లకు మేత వేసి అదనపు ఆదాయం పొందారు. ప్రస్తుతం ఆయన క్వయిల్ (కౌంజు పిట్టలు) యూనిట్ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు” అని పేర్కొన్నారు.ఈ ప్రాక్టీస్‌లో ప్రధానంగా రైతుల అనుమానాలను తొలగించి, భయాలను నివారించడం, గ్రామీణ స్థాయిలో విజేతల అనుభవాలు పంచుకోవడం వంటి అంశాలు, రైతులను ప్రయోగాత్మకంగా ముందడుగు వేయించేలా చేశాయని కలెక్టర్ వివరించారు.ఈ సెమినార్‌లో పాల్గొన్న కేంద్ర స్థాయి అధికారులు మరియు ఇతర జిల్లాల కలెక్టర్‌లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అమలవుతున్న మునగ సాగు కార్యక్రమాన్ని అభినందించారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వర్షాభావ పరిస్థితుల పై సమావేశం

**గండ్ర రమణకరెడ్డి , మాజీ తొలి ఉప ముఖ్యమంత్రి టి రాజయ్య**



**హన్మకొండ జిల్లా. ఆగస్టు7( సమయం న్యూస్). :** హన్మకొండ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు మరియు తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య గారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...

ఈ రోజు రాష్ట్రంలో ఉండేటువంటి వర్షాబావ పరిస్థితి చూస్తుంటే చాలా నిరాశ జనకంగా రైతులకు తీవ్రమైనటువంటి మనోవేదన పడే విధంగా వర్షభావ పరిస్థితులు ఉన్నాయి.వర్షాలు పడిన పడుకున్న రాష్ట్రాన్ని అన్నపూర్ణ రాష్ట్రంగా అవతరించలానే సదుద్దేశ్యంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచిన్నప్పటి నుండి ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక్క నిరూపయోగమైన ప్రాజెక్ట్ గా చూపెట్టాలానే ఒక్క దురుద్దేశ్యంతో దాదాపు రెండు సంవత్సరాల నుండి పంపులను ఆన్ చెయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని కరువు రాష్ట్రంగా చేయడానికి అహర్నిశలు పనిచేస్తునది అని చెప్పడానికి నిన్న జరిగిన రాష్ట్ర స్థాయి సమికృత నీటి ప్రణాళిక యాజమాన్య కమిటీ సమావేశం జరిగింది.అసలు సమావేశం ఎందుకు జరుగుతుంది ఏ ప్రాజెక్ట్ లో ఎన్ని నీళ్ళు ఉన్నాయి, ఉన్న నీళ్లను ఎవరికీ ఏ పద్ధతిలో ఇవ్వాలనే అధికారులు ఆలోచన చేస్తారు. అందులో భాగంగానే ఉమ్మడి వరంగల్ జిల్లా, నల్గొండ జిల్లాలకి నిన్న చూపిన గణంకాలలో ఒక్క చుక్క కూడా నీటి కేటాయింపు లేదు.ఎందుకంటే లో నీళ్ళు లేవు, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ లో నీళ్ళు లేవు అని కాబట్టి మాటలు చెప్పి చేతులు దులుపుకునే విదంగా రాష్ట్ర ప్రభుత్వం ఉంది.మీ కక్ష, మీ పట్టింపు అన్ని కూడా కెసిఆర్ గారి మీద పెట్టి ఘోష్ కమిటీ వేసి ఏకపక్షం గా నివేదిక ఇచ్చినట్టు మీ లీకులు చూస్తే అర్ధం అవుతుంది.కానీ ఒక్క రైతుగా నేను బాధపడుతున్న,ఈ వర్షాలు చూస్తుంటే ఇప్పటికి సాధారణ వర్షపాతం కంటే తక్కువగా నమోదు అయింది.గోదావరి నదిలో ప్రతి రోజు లక్ష నుండి లక్షా యాభైవేల క్యూసెక్కుల నీరు వృధాగా పోయి సముద్రంలో కలిసి పోతుంది.మిమ్మల్ని రైతులు నమ్మి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తారని, రైతు బందు రూ. 15,000/- ఇస్తారని,బోనస్ ఇస్తారని ఆశపడి ఓట్లు వేసిన పాపానికి రైతుబంధు రాం రాం చేసింద్రు.

**రుణమాఫీ కొంతమందికి ఏగొట్టిరు.**

చివరకు నీళ్లు అయినా ఇస్తారని అనుకుంటే అవి కూడా ఇవ్వకుండా కుట్ర చేస్తున్నారు.ఎందుకండీ రైతుల మీద ఇంత కక్ష.రేవంత్ రెడ్డి అంటుంటాడు నేను రైతు బిడ్డను అని నువ్వు రైతు బిడ్డవి కాదు,రియల్ ఎస్టేట్ బ్రోకర్ వి, ఉత్తమ్ కుమార్ రెడ్డి నువ్వు ఇరిగేషన్ మంత్రి అని చెప్తా ఉన్నావు కదా నీ నియోజకవర్గానికి కూడా నీళ్ళు వస్తాయి ఈ దేవాదుల యొక్క నీళ్ళు, శ్రీరామ్ సాగర్ నీళ్ళు, మానేరు నీళ్ళు కూడా నీ నియోజకవర్గానికి వస్తాయి.

అక్కడ ప్రజలు నిన్ను నమ్మి ఓట్లేసిన పాపానిక రైతుల మీద ఇంత కక్ష.ఈ రోజు ప్రతిపక్ష పార్టీగా మీరు చేస్తున్నటువంటి దుర్మార్గలను సభ్య సమాజానికి తెలియ చేయాల్సిన బాధ్యత ఉంది.రైతుల యొక్క జీవితాలతో ఆడుకుంటున్నారు.రైతులను అడ్డం పెట్టుకుని కెసిఆర్ మీద కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారు.తక్షణమే మోటార్లను ఆన్ చేయండి, మా రైతులను ఆదుకోండి, రైతుల ముఖంలో ఆందోళన లేకుండా చేయండి.

**రైతులకు యూరియా దొరకడం లేదు.**

ఓట్లేసిన పాపానికి ఇంత కష్టపడాలన, ఇంత గోస పడాల అని ఈ రోజు రైతులు ఆందోళన పడుతున్నారు.

మన జిల్లాలోని దేవాదుల ఎత్తిపోతల పథకం ఉంది,దాని పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉంది.

కాళేశ్వరం ప్రాజెక్ట్ పిల్లర్లు ఇరిగినవి అని డ్రామాలు చేస్తున్నారు.కేటీఆర్ గారిని డ్రామా రావు అని నిన్న మాట్లాడిన రేవంత్ రెడ్డి.

**అసలు డ్రామాలు చేస్తున్నది రేవంత్ రెడ్డి.**

దేవాదుల ఎత్తిపోతల పథకానికి సంబంధించినటువంటి గోదావరి పరివాహక ప్రాంతంలో ఉండే పంపు హౌస్ లు ఇప్పటికి పూర్తి స్థాయిలో నడవడం లేదు.

ఇన్-టేక్ - వెల్ నుండి స్టార్ అయ్యి బీమ్ ఘనపూర్ చెరువుకి వస్తే అక్కడి నుండి చలివాగు ప్రాజెక్ట్ కి, రామప్ప చెరువులోకి, స్టేషన్ గణపుర నియోజకవర్గం లోకి వస్తాయి.అక్కడి నుండి చేర్యాల వరకు వెళ్తాయి.

ఈ రోజు వరకు కూడా పూర్తి స్థాయిలో మోటార్లు నడవడం లేదు.ఘన్పూర్,జనగామ, పాలకుర్తి ఇవ్వని లిఫ్ట్ ఇరిగేషన్ దేవాదుల ప్రాజెక్ట్ పై ఆధారపడి ఉన్న ప్రాంతాలు.ఇక్కడ ఇద్దరు మంత్రులు ఉన్న మీరు ఏ రోజైన సమీక్ష చేశారా.ఎన్ని నీళ్ల వస్తున్నాయి,ఎన్ని మోటార్లు నడుస్తున్నాయి, ఎన్ని క్యూబెక్స్ ల నీళ్ళు వస్తున్నాయి, నాకు తెలిసి 73 క్యూబెక్స్ ల నీళ్ళు రావాల్సింది.కానీ ఇప్పుడు భీమ్ ఘనపూర్ కి 57 క్యూబెక్స్ ల నీళ్ళు వస్తున్నాయి.

ఎందుకు ఇంత తక్కువ వస్తున్నాయి అంటే మోటార్లు కాలిపోయాయి,పైప్ లైన్ లేకేజీలు ఉన్నాయి అని చేప్తున్నారు.ఇవ్వని ఎప్పుడు చేసుకోవాలండి ఎండాకాలంలో నీళ్ళు లేనప్పుడు రిపేర్ చేసుకోవాలి.కానీ పాలకులకు చిత్తశుద్ధి లేదు, ఎంత సేపు అధికారాన్ని అనుభవించాలనే కోరిక తప్ప, రైతులను ఆదుకోవాలనే చిత్త శుద్ధి లేదు.ఇప్పటికైనా ఇక్కడ ఉండే పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజలు మీకు ఓట్లేసి గెలిపించారు.ఈ రోజు లో నీళ్ళు లేకపోతే రైతుల పక్షాన మీరు ముఖ్యమంత్రి పైన తిరుబాటు చేయాల్సిన పరిస్థితి ఉంది.మీరు కనుక రైతుల పక్షాన మాట్లాడక పోతే ప్రజలు మిమ్మల్ని గ్రామ పొలిమేరల నుండే తరిమి కొడతారు.

రైతులను మీరు ఆషామాషి గా తీసుకుంటున్నారు.

రైతులు నోరులేని వారు, ఏమి అడగలేరు అని, వీళ్ళకి ఏమి తెలుసు అనుకుంటున్నారు..కానీ రైతులు మీకు తగిన ప్రాయచిత్తం చేస్తారు అని హెచ్చరిస్తున్న.తక్షణమే దేవాదుల ప్రాజెక్ట్ పై సమీక్ష ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.ఈ నాయకుల తప్పిదం వల్ల పొట్టదశలో ఉండే పొలాలు ఎండబెట్టుకుని రైతులు నష్టపోయారు.

కాబట్టి ఇప్పటికైన సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం.

సాక్షాత్తు మీ ఎమ్మెల్యేలే అంటున్నారు కమిషన్ల మీద కాలయాపన చేస్తున్నారు అని, మా ముఖ్యమంత్రి కి చేత కాదు అని అంటున్నారు.మీరు మీ పార్టీలో ఉండే నాయకులకే సమాధానం చెప్పలేక పోతున్నారు.

కాబట్టి ఇప్పటికైన రైతుల పై రాజకీయాలు చేయవద్దని విజ్ఞప్తి చేస్తూ, రైతుల ప్రయోజనాలపై, రైతు సంక్షేమం పై పనిచేయాలని రైతుల పక్షాన కోరారు.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్,డా. హరి రమా దేవి, దేవమ్మ, కర్ర సోమిరెడ్డి, నాగుర్ల కృష్ణమూర్తి, గుండె మల్లేష్, పడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు లో ఉన్న పెండింగ్ కేసుల తగ్గింపుకు అడ్వాన్సు టెక్నాలజీ వినియోగించుకోవాలి.



**హైదరాబాద్, ఆగస్టు 7 ( సమయం న్యూస్).::** అడ్వాన్సడ్ టెక్నాలజీని ఉపయోగించి రాష్ట్రంలో వివిధ కోర్టుల్లో ఉన్న పెండింగ్ కేసులను తగ్గించేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.రామకృష్ణారావు ఉన్నతాధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో సిఎస్ మాట్లాడుతూ కోర్టులలో కేసుల పెండింగ్ తగ్గించడంతో పాటు డిజిటల్ రికార్డుల నిర్వహణ, సిసిఎంఎస్ (CCMS) ద్వారా కోర్టు కేసుల పురోగతిని నిరంతరం మానిటరింగ్ చేయడం, సమాచార వ్యవస్థలో పారదర్శకతను పాటించడం, కేసుల పరిష్కారంలో జాప్యం లేకుండా సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకోవడంతో పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు ఆస్కారముంటుందని ఆయన తెలిపారు.

సుప్రీంకోర్టుతో పాటు బీహార్, తమిళనాడు, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాలో అమల్లో ఉన్న మానిటరింగ్ వ్యవస్థను అధ్యయనం చేసి తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేసేందుకు తగు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సిఎస్ అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు వివిధ కోర్టుల్లో పెండింగ్ కేసులను తగ్గించడంతోపాటు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోని సుపరిపాలనలో పారదర్శకతను పెంపొందించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన రైజింగ్ తెలంగాణ-2047 లక్ష్య సాధనకు ఈ సాంకేతిక వ్యవస్థ ఉపకరిస్తుందని అన్నారు. ముఖ్యంగా న్యాయశాఖ, రెవెన్యూశాఖ, హోంశాఖ విభాగాల అధికారులు ఎన్ఐసితో సంప్రదించి ఆ మేరకు కార్యాచరణను వారంరోజుల్లోగా రూపొందించి నివేదికను సిద్ధంచేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ సిఎస్ వికాస్‌రాజ్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ముఖ్యమంత్రి కార్యాలయం ముఖ్యకార్యదర్శి శేషాద్రి, రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్, జిఎడి కార్యదర్శి బి.ఎం.డి. ఎక్కా, సిసిఎల్ఎ కార్యదర్శి మకరంద, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారం

**మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం (MCH) అధికారి డాక్టర్ సారంగం**






**మహబూబాబాద్, ఆగస్ట్.07( సమయం న్యూస్).** :డాక్టర్ బి. రవి రాథోడ్ గారి (జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి) ఆదేశానుసారం, తల్లిపాల వారోత్సవాలను ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం పట్టణంలోని పద్మశాలి భవన్ లో మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం (MCH) అధికారి డాక్టర్ సారంగం, గవర్నమెంట్ బిఎస్సి నర్సింగ్ కాలేజ్ స్టూడెంట్స్ మరియు యూపీఎస్సీ ప్రాథమిక కేంద్రం వైద్య సిబ్బందితో తల్లిపాల వారోత్సవాలు పాలిచ్చే తల్లులందరికీ, తల్లిపాల ప్రాముఖ్యతను, డాక్టర్ సారంగం వివరిస్తూ తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారం అని అమృతం లాంటివని, ప్రసవం కాగానే తల్లిపాలు పట్టించవలసిందిగా తల్లులకు అవగాహన కల్పించారు.తల్లిపాల ప్రాముఖ్యత, మాతృశిశు ఆరోగ్యంపై అవగాహన పెంపు, తల్లిపాలు ఇవ్వడంలో తల్లుల్ని ప్రోత్సహించడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన సదస్సులు, ఆసుపత్రులలో మాతృశిశు ఆరోగ్య శిబిరాలు AWW మరియు ANMల ద్వారా ఇంటింటి ప్రచారం తల్లులకు పాఠశాలలు, కమ్యూనిటీ సెంటర్లలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, తల్లిపాలు శిశువుకు మొదటి వ్యాక్సిన్ లాంటివి. ఇవి శిశువుని వివిధ వ్యాధుల నుంచి రక్షిస్తాయి. మాతృతత్వాన్ని కలిగి ఉన్న ప్రతి తల్లి తమ బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలి." ఈ కార్యక్రమంలో బీఎస్సీ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ లీలా మాట్లాడుతూ, ప్రసవం, గానే తల్లులు, మురిపాలు పట్టించవలసిందిగా తల్లులకు విజ్ఞప్తి చేశారు.బీఎస్సీ నర్సింగ్ స్టూడెంట్స్, రోల్ ప్లే ద్వారా, చాట్ ద్వారా, నాటిక ద్వారా, తల్లులకు, పాలిచ్చే పద్ధతులు, తల్లిపాల విశిష్టత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ లోకియా హెచ్‌ఈఓ, యూపీఎస్సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక, సిహెచ్ఓ శ్రీనివాస్, యుపిఎస్సి వైద్య సిబ్బంది, సూపర్వైజర్ పుష్పలీల, ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల కోరిన విధంగా సమాచార హక్కు చట్టం క్రింద సమాధానం అందించాలి...





**జనగాం ఆగస్టు7( సమయం న్యూస్). :** గురువారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ల ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం ను రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి చంద్రశేఖర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు.అంతకుముందుజిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, మొహిసిన పర్వీన్, బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మేర్ల కు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ డి.సి.పి.రాజమహేంద్ర నాయక్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ లు పూల బోకేలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వన మహోత్సవం ను పురస్కరించుకొని మొక్కలు నాటారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు కోరిన విధంగా సమాచారం అందించాల్సి ఉంటుందన్నారు. ఆర్టిఐ క్రింద ప్రజలు కోరిన సమాచారం అందించుటలో ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన పరిచారు.సిబ్బంది ధైర్యంగా ఉండాలని ఆర్టిఐ కి భయపడరాదన్నారు.జాప్యం చేస్తేనే ఇబ్బందులు ఎదురవుతాయని 30 రోజు గడువు ఉంటున్నందున ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు.తక్కువ సమాచారం ఉంటే త్వరగా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.సమాజంలో జవాబుదారీ తనం పెంచేందుకు పారదర్శకత తో పనిచేసే విధంగా సమాచార హక్కు చట్టం రూపొందించడం జరిగిందన్నారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రిజిస్టర్ లను నిర్వహించాలన్నారు అదే విధంగా మూడు నెలలకు ఆరు నెలలకు ఇచ్చే నివేదికలను నిర్ణీత సమయానికి అందజేయాలన్నారు. ప్రజలు అందించిన దరఖాస్తులు సమగ్రంగా చదివి అర్థం చేసుకోవాలని, తెలియని విషయాలను తెలుసుకోవాలన్నారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అందరికీ అందుబాటు ధరలో ఉంచేందుకుగాను మిర్యాలగూడ పట్టణంలో శాండ్ (ఇసుక) బజార్ ప్రారంభం..

**రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్**

**విసి మరియు ఎండి భవేష్ మిశ్రా**



**మిర్యాలగూడ ఆగస్టు7( సమయం న్యూస్). :** గురువారం నల్గొండ జిల్లా ,మిర్యాలగూడ పట్టణంలోని చింతపల్లి ఎక్స్ రోడ్ వద్ద మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శాండ్ బజార్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాండ్ బజార్ ఏర్పాటు వల్ల ఇసుక అక్రమ రవాణాను అరికట్టవచ్చని, ఇసుక అవసరమైన వారందరికీ సులభంగా అందుబాటు ధరలో లభ్యమవుతుందని తెలిపారు. నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిలో అందరికీ కావాల్సిన ఇసుక లభ్యమయ్యే విధంగా శాండ్ బజార్ ఏర్పాటు చేశామన్నారు. సామాన్యులకు ఇసుకను అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో టన్ను 1250 రూపాయలకు ఇచ్చే విధంగా ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు . ఈ శాండ్ బజార్ ద్వారా అందించే ఇసుకను నామమాత్రపు ధరకు అందించడం జరుగుతుందని, ఎలాంటి టాక్స్, ఇతర ఖర్చులు ఉండవని తెలిపారు. దూరాన్ని బట్టి ఇసుక ధర ఉంటుందన్నారు. వంగ మర్తి నుండి వచ్చే వాహనాలపై గట్టి నిఘా పెడతామని చెప్పారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదని, ప్రజలకు, ఇసుక అవసరమైన వారికి తక్కువ ధరకే ఇసుక అందించే విధంగా శాండ్ బజార్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు అవసరమైన ఇసుకను ఉచితంగా ఇవ్వడమే కాకుండా, ఇటుక, సిమెంటు, స్టీలు వంటి వాటిని తక్కువ ధరలో అందించేందుకు సంబంధిత ట్రేడర్స్ తో మాట్లాడడం జరిగిందని అన్నారు . జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రాంతంలో ఇసుక రీచులు లేనందున శాండ్ బజార్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవసరం ఉన్న ప్రజలు, ప్రభుత్వ శాఖలు ఈ శాండ్ బజార్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో మిర్యాలగూడ శాండ్ బజార్ ద్వారా ఇసుక సరఫరాను పెంచితే సిబ్బంది ఎక్కువ అవసరమవుతారని, అందువల్ల ఎక్కువ మంది సిబ్బందిని కేటాయించి అందుకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండిని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా సహాయ సంచాలకులు శామ్యూల్ జాకబ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాయల్స్‌తో సంజూ శాంసన్ తెగదెంపులు

ఐపీఎల్ 2025 ముగిసినప్పటి నుంచి సంజూ శాంసన్ పేరు చర్చనీయాంశంగా మారింది. అతడు 2015 నుంచి రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న ఈ ప్లేయర్.. వచ్చే సీజన్‌లో కొత్త జెర్సీలో కనిపించనున్నాడి ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా అతడు చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి చేరతాడని వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. తనను జట్టు నుంచి రిలీజ్ చేయాలని సంజూ శాంసన్‌ను రాజస్థాన్ రాయల్స్‌ను కోరినట్లు క్రిక్‌బజ్ నివేదించింది. దీంతో అతడికి, రాజస్థాన్‌కు మధ్య తీవ్రమైన విభేధాలు తలెత్తినట్లు స్పష్టమవుతోంది. ఐపీఎల్ 2025 సందర్భంగా రాజస్థాన్ రాయల్స్, సంజూ శాంసన్ మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు నుంచి వచ్చిన తర్వాత 2015లో సంజూ.. రాజస్థాన్ రాయల్స్‌లో చేరాడు. అప్పటి నుంచి ఇదే జట్టులో కొనసాగుతున్నాడు. టీనేజ్ ప్లేయర్‌గా జట్టులోకి వచ్చిన అతడు.. కెప్టెన్ అయ్యాడు. కానీ గత సీజన్‌లో మేనేజ్‌మంట్ తీరుపట్ల అతడు హర్ట్ అయినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఓపెనింగ్ ప్లేస్ విషయంలోనూ వివాదాలు తలెత్తినట్లు సమాచారం. వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైశ్వాల్‌లు ఓపెనర్‌లుగా సెట్ కావడంతో సంజూ వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు రావాల్సి వచ్చింది. ఇదే అతడు ఆర్ట్ అయ్యేందుకు కారణమా అంటే స్పష్టత లేదు. ఇక హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో సైతం అతడికి పొసగడం లేదని సమాచారం. కొన్ని రోజులుగా సంజూ శాంసన్.. సీఎస్కే మధ్య చర్చలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. సంజూ ఫ్యామిలీ అయితే ఏకంగా వచ్చే సీజన్‌లో అతడు రాజస్థాన్ రాయల్స్‌తో ఆడబోడని చెప్పేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తనను రిలీజ్ చేయలని అతడు రాజస్థాన్ రాయల్స్‌ను కోరినట్లు తెలుస్తోంది. అయితే ఐపీఎల్ 2025 వేలానికి ముందు రాజస్థాన్ రాయల్స్ రూ.18 కోట్లకు సంజూను రిటైన్ చేసుకుంది. 2027 సీజన్ వరకు ఈ ఒప్పందం కొనసాగుతోంది. ఒకవేళ అగ్రిమెంట్ బ్రేక్ చేయాలంటే





ఫ్రాంఛైజీ అంగీకారం తప్పనిసరి. సంజూనే జట్టును వీడాలని భావిస్తున్నందున.. ప్రస్తుతం ఉన్న అవకాశాలపై ఆ ఫ్రాంఛైజీ దృష్టిసారించింది! ఇందులో భాగంగా సీఎస్కే సహా పలు ఇతర ఫ్రాంఛైజీలతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. అయితే కేవలం వన్ వే ట్రేడ్ ద్వారా సంజూను ఇచ్చేందుకు రాజస్థాన్ ఆసక్తి చూపించడం లేదట. బదులుగా ఆటగాడిని రీప్లేస్ చేయాలని చూస్తోందట. అందుకే డీల్ ఆలస్యం అవుతోందని సమాచారం. మరి సంజూ విషయంలో రాజస్థాన్ రాయల్స్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది తేలాల్సి ఉంది.

# ఆర్టీఐ-2005 నుంచి బీసీసీఐకి మినహాయింపు

## భారత క్రికెట్ నియంత్రణ మండలికి భారీ ఊరట

భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)కి భారీ ఊరట లభించింది. సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ)-2005 నుంచి బీసీసీఐకి మినహాయింపు ఇచ్చింది. ఇటీవల బీసీసీఐని ప్రభుత్వ పరిధిలోకి తెస్తూ నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లును కేంద్రం రూపొందించిన విషయం తెలిసిందే. ఈ బిల్లు ప్రకారం దేశంలో గుర్తింపు పొందిన ఏ క్రీడా సంఘమైనా ప్రజలకు చెందినదేనని, తమ విధులు, అధికారాలు నిర్వహించే విషయంలో సమాచారా హక్కు చట్టం(ఆర్టీఐ)-2005 పరిధిలోకి అది వస్తుందని అందులో పేర్కొంది. అయితే దీనిపై బీసీసీఐ అభ్యంతరం తెలిపింది.

ఇతర క్రీడా సంఘాల తరహాలో తాము ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహకారం తీసుకోవడం లేదని, బోర్డు ఆర్టీఐ పరిధిలోకి తీసుకురావద్దని పలుమార్లు విజ్ఞప్తి చేసింది. చివరకు బోర్డు ఆశించిన ప్రకారం వారికి ఊరట కలిగించేలా ప్రభుత్వం కొత్త బిల్లులో సవరణను జోడించింది. సవరించిన బిల్లు ప్రకారం ప్రభుత్వం నుంచి నిధులు, సాయం పొందే క్రీడా సంఘాలు మాత్రమే ఆర్టీఐ పరిధిలోకి వచ్చేలా మార్పులు చేసింది. తాజా సవరణతో ఆర్టీఐ ద్వారా బీసీసీఐని ప్రశ్నించే అధికారం సామన్య ప్రజలకు లేకుండా పోయింది. 'తాజా స్పోర్ట్స్ బిల్లులో బీసీసీఐ అంశం ఒక సమస్యగా కనిపించింది. ఆర్థిక సహకారం తీసుకోవడం లేదనే కారణం చూపించి ఈ బిల్లు ఆమోదం పొందకుండా పార్లమెంట్‌లో అడ్డుకునే అవకాశం ఉండేది. లేదా ఇదే కారణంతో బీసీసీఐ కోర్టుకెక్కేది కూడా. అందుకే సవరణ చేయాల్సి వచ్చింది.'అని కేంద్ర క్రీడా శాఖ ఉన్నతాధికారి ఒకరు మీడియాకు తెలిపారు.




ఆర్టీఐ నుంచి మినహాయింపు లభించినా.. కొన్ని ఇతర నిబంధనలు బీసీసీఐని ప్రభుత్వం ప్రశ్నించేందుకు అవకాశం కల్పిస్తున్నాయి. బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొంది చట్టంగా మారితే బీసీసీఐ కూడా వెంటనే జాతీయ క్రీడా సమాఖ్యగా కొత్త రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. 2028 నుంచి క్రికెట్ కూడా ఒలింపిక్ క్రీడగా మారనుండటం దీనికి ఒక కారణం. కొత్త బిల్లు ప్రకారం నిధులు పొందక పోయినా.. వ్యవస్థ నడిచేందుకు ఇతర రూపాల్లో సహాయ సహకారాలు తీసుకుంటుంది కాబట్టి జవాబుదారీతనం ఉండాల్సిందే. బీసీసీఐ నేషనల్ స్పోర్ట్స్ ట్రెబ్యునల్ పరిధిలోకి రావడం వల్ల వివాదాలు ఏర్పడితే ఎన్ఎస్‌టీ పరిష్కరిస్తుంది. ట్రెబ్యునల్ తీర్పులను సుప్రీం కోర్టులో మాత్రమే సవాల్ చేయాల్సి ఉంటుంది.

# భారత్‌కు బుమ్రా ఎన్నో గొప్ప విజయాలను అందించాడు

### బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌పై ట్రోలింగ్ : హర్షా భోగ్లే


వరల్డ్ నెంబర్ వన్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా పై నెట్టింట ట్రోలింగ్ జరుగుతోంది. ముఖ్యంగా అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో బుమ్రా రెండు మ్యాచ్‌లకు రెస్ట్ తీసుకోవడంపై నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. దానికి తోడు ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో బుమ్రా ఆడిన మూడు టెస్టుల్లో భారత్ రెండు ఓడిపోయింది. ఒకదాంట్లో ఫలితం రాలేదు. బుమ్రా రెస్ట్ తీసుకున్న రెండు టెస్టుల్లోనూ టీమిండియా విజయం సాధించింది.ఇదే విషయమై సోషల్ మీడియాలో కొందరు బుమ్రాని టార్గెట్ చేస్తూ వచ్చారు. దాంతో కామెంటేటర్ హర్షా భోగ్లే నెటిజన్లపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. భారత క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ పేసర్లలో బుమ్రా ఒకడని, ఇలాంటి విమర్శలు అన్నీ దాటుకుని వచ్చాడని హర్షా గుర్తు చేశాడు. అలాంటి ఆటగాడిని ట్రోల్ చేయడం అంటే అజ్ఞానమే అంటూ గట్టిగా వాయించేశాడు. అభినందించకపోయినా ఇలా చేయడం కరెక్ట్ కాదన్నాడు."నిజంగా? బుమ్రాని ట్రోల్ చేస్తున్నావా? నువ్వు వాళ్లల్లో ఒకడివి కాకపోతే మంచిదే. అయితే వాళ్లలో ఒకడివే అయితే.. బుమ్రా అవడానికి ఎంత కష్టాన్ని, త్యాగాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందో నీకు ఎలాంటి అవగాహన లేదని చెప్పొచ్చు. ఇంకా.. అతను ఎంత గొప్ప మ్యాచ్ విన్నరో నీకు అర్థం కానట్టే. అతను భారతదేశానికి అత్యుత్తమ విజయాలు అందించిన బౌలర్లలో ఒకడు. నిజానికి మిగతా బౌలర్ల కన్నా దాదాపు ఎక్కువ ఓవర్లే వేశాడు" అంటూ ఎక్స్ వేదికగా హర్షా భోగ్లే పోస్ట్ చేశాడు.హర్షా భోగ్లే పోస్ట్ కింద ఓ నెటిజన్ రిప్లయ్ ఇచ్చాడు. మేమేమీ ట్రోల్ చేయడం లేదు. వర్క్ లోడ్ మేనేజ్‌మెంట్ గురించి మాత్రమే ప్రశ్నిస్తున్నాము. అది కూడా తప్పనే అంటారా? అని ప్రశ్నించాడు. దానికి హర్షా రిప్లయ్ ఇస్తూ.. 'కాదు, అది మంచిదే. అయితే గుర్తుంచుకోవాల్సింది ఏంటంటే.. ప్రతీ శరీరం వేరుగా ఉంటుంది. అన్ని సమస్యలకు ఒకటే పరిష్కారం చూపలేము కదా' అని రిప్లయ్ ఇచ్చాడు. అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో జస్ప్రీత్ బుమ్రా మూడు మ్యాచ్‌లలో ఐదు ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఈ సిరీస్‌లో 119.4 ఓవర్లు వేసిన బుమ్రా 14 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లండ్ - ఇండియా సిరీస్‌లో మహమ్మద్ సిరాజ్ 23 వికెట్లతో టాప్ బౌలర్‌గా నిలవగా.. జోష్ టంగ్ 19 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. బెన్ స్టోక్స్ 17 వికెట్లు పడగొట్టగా, ఆ తర్వాత బుమ్రా 14 వికెట్లతో నిలిచాడు.

# సిరాజ్ కోసం పాకిస్తాన్‌లో పెద్ద గొడవ..!

ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో అత్యధికంగా 23 వికెట్లు తీసిన మహ్మద్ సిరాజ్ విషయంలో పాకిస్తాన్‌లో జరిగిన లైవ్ షో సందర్భంగా గొడవ జరిగింది. ఈ సందర్భంగా ఇద్దరు మాజీ పాకిస్తాన్ క్రికెటర్లు ఒకరితో ఒకరు గొడవ పడ్డారు. ఓవల్ టెస్ట్ మ్యాచ్‌లో టీం ఇండియా విజయంలో కీలక పాత్ర పోషించిన మహ్మద్ సిరాజ్‌ను 8 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ తన్వీర్ అహ్మద్ టెస్ట్ బౌలర్‌గా పరిగణించలేదు. దీనిపై మరో పాకిస్తాన్ మాజీ క్రికెటర్ ఆసిఫ్ ఖాన్ లైవ్ షో సందర్భంగా అతనితో వాగ్వాదానికి దిగాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. పాకిస్తాన్‌లోని పీటీవీ స్పోర్ట్స్‌లో ఓవల్ టెస్ట్ మ్యాచ్ గురించి లైవ్ షో జరుగుతోంది. ఈ షోలో పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ తన్వీర్ అహ్మద్ మాట్లాడుతూ.. ఓవల్ టెస్ట్ మ్యాచ్ సందర్భంగా టీం ఇండియా బౌలర్లు ఒక చోట బౌలింగ్ చేస్తున్నారని, సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడని అన్నారు. దీనిపై పాకిస్తాన్ తరఫున దేశవాళీ క్రికెట్ ఆడుతూ, షోకు యాంకర్‌గా వ్యవహరిస్తున్న ఆసిఫ్ ఖాన్, సిరాజ్‌ను టెస్ట్ బౌలర్‌గా మీరు పరిగణించరని తన్వీర్‌తో అన్నారు. దీనిపై సిరాజ్ ఆ లేబుల్ బౌలర్ కాదని తన్వీర్ అన్నారు. దీనిపై ఆసిఫ్ మీ లేబుల్ ఏమిటి అని అడిగాడు. దీనిపై తన్వీర్ అహ్మద్ కోపంగా స్పందించి నా ప్రమాణం పాకిస్తాన్ అని అన్నాడు. నేను పాకిస్తాన్ తరఫున క్రికెట్ ఆడాను. దీని తర్వాత మాజీ ఫాస్ట్ బౌలర్ ఆసిఫ్ ను మీ ప్రమాణం ఏమిటి అని అడిగాడు. దీనిపై ఆసిఫ్ నన్ను పక్కన పెట్టండి, నేను 20-22 సంవత్సరాలుగా జర్నలిజం చేస్తున్నాను అని అన్నాడు. దీనిపై నేను క్రికెట్ తో సంబంధం కలిగి ఉన్నప్పటి నుండి అన్నే




ఏళ్లు అయ్యిందని తన్వీర్ అన్నాడు. దీని తర్వాత ఇద్దరి మధ్య చాలా సేపు వాదన కొనసాగింది. దీనికి ముందు కూడా తన్వీర్ అహ్మద్ టీం ఇండియాకు వ్యతిరేకంగా అనేక వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. పాకిస్తాన్ తరఫున 8 మ్యాచ్‌లు ఆడిన తన్వీర్ అహ్మద్ టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన తర్వాత వివాదాస్పద ప్రకటన చేశాడు. టీం ఇండియా తన ఛాంపియన్స్ ట్రోఫీని చెత్తబుట్టలో పడేయాలని, ఎందుకంటే అది పనికిరాదని ఆయన తన యూట్యూబ్ ఛానెల్‌లో అన్నాడు. ఐసిసి చైర్మన్ జై షా భారతదేశానికి అనుకూలంగా పిచ్‌ను సిద్ధం చేశారని ఆరోపించాడు. దీని తర్వాత ఐపిఎల్ 2025 సమయంలో తన్వీర్ అహ్మద్ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించాడు.



# గుత్తా జ్వాలపై సోషల్ మీడియాలో ప్రశంసల జల్లు

భారత మాజీ బ్యాడ్మింటన్ ప్లేయర్ గుత్తా జ్వాలపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురుస్తోంది. శభాష్.. గుత్తా జ్వాల అంటూ నెటిజన్లు ఆమె చేసిన పనిని కొనియాడుతున్నారు. కొందరు మహిళలు తమ అందం, పొంకం సడలిపోతుందనే భ్రమతో పిల్లలను కనేందుకే అయిష్టత చూపుతున్న ఈ కాలంలో గుత్తా జ్వాల తనకు ఎక్కువగా ఉన్న 6.7 లీటర్ల పాలను దానం చేసింది. నీలోఫర్‌కు అనుబంధంగా పనిచేసే ఓ మిల్క్ బ్యాంకు ద్వారా ఆమె ఈ దానం చేసింది. నీలోఫర్ పిల్లల ఆసుపత్రికి వచ్చే శిశువులకు ఈ చనుబాలను సదరు బ్యాంకు అందిస్తోంది. అందం పోతుందని సరోగసి ద్వారా పిల్లలను కంటూ ఆయాల చేత పెంచుతున్న సెలెబ్రిటీలు ఉన్న ఈ రోజుల్లో గుత్తా జ్వాలా ఎలాంటి సంకోచాలు మనసులోకి రానివ్వకుండా తన సంతానానికి సరిపోగా మిగిలే పాలను లీటర్ల కొద్దీ దానం చేయడం గొప్ప విషయమని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఎంతో మంది సెలబ్రిటీలకు ఆమె స్ఫూర్తిదాయకమని కొనియాడుతున్నారు. ఆమె చేసిన పని చనుబాల దానంపై ఉన్న అపోహల్ని కూడా దూరం చేస్తోందని మెచ్చుకుంటున్నారు. నవజాత శిశువులకు చనుబాలు చాలా ముఖ్యమని, గుత్తా జ్వాల తరహాలో మిగతా సెలబ్రిటీలు కూడా ముందుకు వచ్చి మహిళలందరికి అవగాహన కల్పించాలని కోరుతున్నారు. తమిళ హీరో విష్ణు విశాల్‌ను గుత్తా జ్వాలా ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ ఏప్రిల్‌లో వారికి పాప పుట్టింది. విష్ణు విశాల్ సోదరి సంగీత్ వేడుకలో తొలిసారి జ్వాల గుత్తాను కలిశాడు. అప్పుడు వీరి మధ్య చిగురించిన స్నేహం ఆ తరవాత ప్రేమగా మారింది. జ్వాల గుత్తా ఫుల్ ఫామ్‌లో ఉన్న సమయంలోనే సహచర ఆటగాడు చేతన్ ఆనంద్‌తో ప్రేమలో పడ్డారు. చాలా కాలం పాటు ప్రేమాయణం సాగించిన తర్వాత వీళ్లిద్దరూ 2005లో వివాహం చేసుకున్నారు. ఆరేళ్ల వైవాహిక జీవితం తర్వాత 2011లో విడిపోయారు. ఇక అప్పటి నుంచి ఆమె ఒంటరిగానే జీవనం సాగిస్తున్నారు. మరోవైపు కాస్ట్యూమ్ డిజైనర్ రజనీ నటరాజ్‌తో 2011లో విష్ణు విశాల్ పెళ్లి జరిగింది. కొన్ని కారణాల వల్ల 2018లో వీరు విడాకులు తీసుకున్నారు. వారికి ఆర్యన్ అనే నాలుగేళ్ల కుమారుడున్నాడు.

# టీమిండియాకు అదృష్టంగా మారిన ధృవ్ జురెల్

యువ జట్టుతో ఇంగ్లాండ్‌లో పర్యటించిన టీమిండియా సిరీస్‌ను గెలవలేకపోయింది. కానీ వారి స్వంత గడ్డపై 2 మ్యాచ్‌ల్లో ఇంగ్లీష్ జట్టును ఓడించగలిగింది. శుభ్‌మాన్ గిల్ కెప్టెన్సీలో యువ భారత జట్టు ఇంగ్లాండ్‌పై అద్భుతమైన ప్రదర్శన చేసింది. సిరీస్‌ను 2-2తో సమం చేసింది. ఈ సిరీస్‌లోని చివరి మ్యాచ్‌లో ఓ ప్లేయర్‌కు ఆడే అవకాశం లభించడం టీమిండియా అదృష్టమని మరోసారి నిరూపితమైంది. టీమిండియా యొక్క ఆ అదృష్ట ఆటగాడి పేరు ధృవ్ జురెల్. తన వికెట్ కీపింగ్, బ్యాటింగ్‌తో టీమిండియాలో స్థానం సంపాదించడానికి ప్రయత్నిస్తున్న ధృవ్, టీమ్‌కే అదృష్టవంతుడిగా మారుతున్నాడు. జురెల్ తన టెస్ట్ కెరీర్‌లో ఇప్పటివరకు ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. ఆశ్చర్యకరంగా.. భారత్ ఈ మ్యాచ్‌లన్నింటినీ గెలుచుకుంది. అంటే, ధ్రువ్ జురెల్ తన టెస్ట్ కెరీర్‌లో ఇంకా ఒక్క ఓటమి కూడా చవిచూడలేదు. నిజానికి.. టెస్ట్ క్రికెట్ చరిత్రలో, ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అత్యధిక టెస్ట్ మ్యాచ్‌లను గెలిచిన రికార్డు వెస్టిండీస్ మాజీ ఆల్ రౌండర్ ఆల్డిన్ బాప్టిస్ట్ పేరు మీద ఉంది. బాప్టిస్ట్ తన టెస్ట్ కెరీర్‌లో వరుసగా 10 టెస్ట్ మ్యాచ్‌లు ఆడితే అన్నింటిలో టీమ్ గెలిపొందింది. అతను తన కెరీర్ చివరి వరకు ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఓడిపోలేదు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ యువ వికెట్ కీపర్ కమ్ బ్యాట్స్‌మన్ 2024లో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ కెరీర్‌లో అరంగేట్రం చేశాడు. మొదటి టెస్ట్‌లోనే అతను తన బ్యాటింగ్, వికెట్ కీపింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. జురెల్ ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్‌ల్లో 36.42 సగటుతో 255 పరుగులు చేశాడు. ఇందులో 1 హాఫ్ సెంచరీ కూడా ఉంది. అదే సమయంలో వికెట్ కీపర్‌గా అతను 9 క్యాచ్‌లు, 2 స్టంపింగ్‌లు ఉన్నాయి.





# ప్రభాస్ స్పిరిట్ కోసం ఆఫర్

## నటించాలనుకునే యువతకు ఛాన్స్

అగ్ర కథానాయకుడు ప్రభాస్, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'స్పిరిట్' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం దాదాపు రూ. 300 కోట్ల బడ్జెట్‌తో రాబోతుండగా.. ఈ మూవీని టీ- సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం సెప్టెంబర్ చివరిలో షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను వెల్లడించింది చిత్రబృందం. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు ఆసక్తి ఉన్న వారిని డిజిటల్ ఆడిషన్స్‌కి పిలుస్తుంది చిత్రయూనిట్. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసింది భద్రకాళీ పిక్చర్స్. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు 13 నుంచి 17 ఏండ్ల వయసున్న పురుష నటులను ఆడిషన్స్‌లో పాల్గొనవచ్చని తెలిపింది. అయితే ఆడిషన్స్‌లో పాల్గొనేవారు పాత్ర కోసం తమ జుట్టు- కత్తిరించుకోవడానికి కూడా సిద్ధంగా ఉండాలని తెలిపింది. అలాగే ఒక హెడ్ షాట్ ఫోటోతో పాటు- పర్సనల్ షాట్ ఫోటో కూడా జత చేయాలని కోరారు. ఇక ఇంట్రడక్షన్ వీడియోలో మీ పేరు ఇతర వివరాలు వెల్లడించడంతోపాటు మీ చదువుకు సంబంధించిన వివరాలు కూడా వెల్లడించాలని కోరారు.



## విడాకుల ర్యూమర్స్‌ను తోసిపుచ్చిన సంగీత

సీనియర్ నటి సంగీత, ఆమె భర్త, సింగర్ క్రిష్ విడాకులు తీసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో ఇటీవల వార్తలు వస్తున్న నేపథ్యంలో తాజాగా ఈ వార్తలపై నటి సంగీత స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపింది. ఈ సందర్భంగా తన భర్త క్రిష్‌తో కలిసి దిగిన ఒక ఫోటోను సోషల్ మీడియా వేదిక పంచుకుంది. గతంలో సంగీత తన ఇన్‌స్టాగ్రామ్ బయోలో సంగీత క్రిష్ అని ఉన్న పేరును సంగీతగా మార్చడంతో వీరిద్దరూ విడిపోతున్నట్లు- పుకార్లు మొదలయ్యాయి. అయితే ఈ పుకార్లకు చెక్ పెడుతూ మేము బాగానే ఉన్నట్లు- సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. సినిమాల విషయానికి వస్తే.. ఆచర్య, మసూద, వారసుడు తదితర చిత్రాలతో ఇటీ-వల ప్రేక్షకులను అలరించింది ఈ భామ.



## శ్రీలీలతో నిర్మాతలకు భరోసా

### హీరోయిన్‌గా, డ్యాన్సర్‌గా డ్యూయల్ రోల్

శ్రీలీల ఉంటే ఇక ఆ సినిమాలో స్పెషల్ సాంగ్స్ కోసం మరో భామను వెతకాల్సిన పని లేదు. ఎందుకంటే హీరోయిన్ రోల్‌కే కాదు ఐటమ్ నెంబర్‌కు ఫర్ ఫెక్ట్ ఛాయిస్‌గా మారిపోయింది. డ్యూయెట్ సాంగైనా, ఊర మాస్ పాటైనా మేడమ్ రచ్చ రంబోలా చేయాల్సిందే. స్పెషల్ సాంగ్ కోసం స్టార్ హీరోయిన్లకు నిర్మాతలు కోట్లు వెచ్చించి తెచ్చుకునే ఛాన్స్ లేకుండా కిసిక్ బ్యూటీ డ్యూయల్ రోల్ పోషించేస్తోంది. ధమాకాలో పల్సర్ బైక్, జింతాకా అంటూ మాసీ స్టెప్పులు మొదలెట్టిన దగ్గర నుండి డ్యాన్సింగ్ క్వీన్‌గా ముద్రపడిపోయింది శ్రీలీల. ఫీమేల్ లీడ్‌గా నటిస్తే మాస్ సాంగ్ కంపల్సరీ. ఇక ఐటమ్ నంబర్ కోసం మరో భామకు తెచ్చుకోనక్కర్లేదు. ఏ టు- జెడ్ ఫెర్మామెన్స్ ఇచ్చేస్తుంది కిస్సిక్ బ్యూటీ-. యూట్యూబ్‌ను షేక్ చేయాలంటే మిస్ లీల ఉంటే చాలనేంతలా ప్రొడ్యూసర్ల మైండ్లలో ఫిక్స్ అయ్యేలా చేసింది. సినిమాపై హైప్ రావాలా, అ-టె-న్షన్ కావాలా వైరల్ వయ్యారీతో డ్యాన్స్ చేస్తే పోలా అని భావిస్తున్నారు. గుంటూరు కారంలో కుర్చీ మడత పెట్టినా, జూనియర్‌లో వైరల్ వయ్యారీగా మారినా తాను హీరోయిన్ కాని పుష్ప2లో కూడా కిస్సిక్ బ్యూటీ-గా ర్యాంపేజ్ గ్లామర్ షోతో మాస్ మహారాణిగా మారిపోయింది. ఇటు- హీరోయిన్‌గా, ఇటు- ఐటమ్ గర్ల్ గా మూవీకి వన్ ఉమెన్ షోగా మేకోవరైంది శ్రీలీల. అంటే నిర్మాతలకు డబుల్ బోనాంజాలా మారిన మేడమ్.. నెక్ట్స్ రవితేజ మూవీ మాస్ జాతరలోనూ అటు- క్లాసీ లుక్, ఇటు- మాసీ సాంగ్స్‌లో గత్తర లేపడానికి రెడీ అయ్యింది. మరోసారి ఈ జోడీ బాక్సాఫీస్ దగ్గర ధమాకా హిట్ నమోదు చేస్తుందా ఎ÷-లాపుల్లో ఉన్న రవితేజ, శ్రీలీలకు కంబ్యాక్ మూవీగా మారుతుందో లేదో చూడాలి.



## ఆ రెండు పాత్రల ప్రభావం కెరీర్ పై ప్రభావం చూపించాయి

ప్రస్తుతం ఇండియన్ సినీ ఇండస్ట్రీలో రష్మిక మంధన్నా టాప్ హీరోయిన్లలో ఒకరిగా కొనసాగుతోంది. ఆమె నటించిన పుష్ప ఫ్రాంచైజీ సినిమాలు, యానిమల్, ఛావా ఇలా తెలుగు, హిందీ భాషల్లో భారీ విజయం సాధించాయి. ఈ సినిమాలు బాక్సాఫీస్ వద్ద కలెక్షన్లు సాధించడమే కాకుండా ఈ సినిమాల్లో ఆమె పాత్రకు ప్రశంసలు దక్కాయి. ఇలా ఇండస్ట్రీకి వచ్చిన కొన్నేళ్లలోనే పలు పాత్రల్లో నటించి అభిమానులను సొంతం చేసుకుంది. అయితే తాజాగా రష్మిక ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఇందులో తాను చేసిన పాత్రల్లో తన కెరీర్ పై ప్రభావం చూపిన క్యారెక్టర్ల గురించి మాట్లాడింది. తన కెరీర్ పై పుష్ప సినిమాలోని శ్రీవల్లి, ఛావా చిత్రంలోని మహారాణి యేసుబాయి పాత్రల ప్రభావం ఉందని చెప్పింది. ఈ రెండు పాత్రలు తన జీవితాన్ని మార్చేసిన క్యారెక్టర్స్ అని చెప్పింది. ఓ నటిగా తనపై వాటి ప్రభావం ఉందని తెలిపింది. అలాగే ఈ పాత్రలకు లభించిన ఆదరణ కారణంగా ఓ నటిగా తనపై తనకు పూర్తి నమ్మకం వచ్చిందని పేర్కొంది. పుష్ప సినిమాతో పాన్‌ఇండియా స్టార్ గా మారిన రష్మిక ఆ తర్వాత వెనుదిరిగి చూసుకోవాల్సిన రాలేదు. అయితే అదే సమయంలో బాలీవుడ్ లోన పలు సినిమాలు ఆడని టైమ్ లో ... రణబీర్ కపూర్ తో కలిసి చేసిన యానిమల్ మాత్రం హిందీలో మరో లైఫ్ ఇచ్చింది. ఈ సినిమా ఆమెను బాలావుడ్ లోనూ స్పెషల్ గ మార్చింది.

## సినీ కార్మికుల సమ్మె.. చిన్ననిర్మాతల భేటీ

టాలీవుడ్ లో గత ఐదు రోజులుగా షూటింగ్స్ లేక మూగబోయింది. వేతనాల పెంపుపు పై కార్మిక సంఘాలకు, ఫిల్మ్ ఛాంబర్ కు మధ్య మొదలైన వివాదం బంద్ కు దారి తీసింది. ఈ విషయమై గురువారం పలువురు చిన్న సినిమా నిర్మాతలతో ఫిల్మ్ ఛాంబర్ సభ్యులు సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సీ. కళ్యాణ్ మాట్లాడుతూ చిన్న సినిమాల నిర్మాతలతో సమావేశం నిర్వహించాము. చిన్న నిర్మాతలు మార్కెటింగ్ లేక థియేటర్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. చిన్న సినిమాల వల్లే కార్మికుల మనుగడ ఉంది. ఇప్పటి వరకు తీసుకున్న జీతం కంటే 25శాతం జీతాలు తక్కువ తీసుకోవాలని నిర్మాతలు డిమాండ్ చేశారు. మేము ఒక్క పైసా పెంచమని నిర్మాతలు చెప్పారు. ఎవరితో అయినా సినిమాలు తీసుకుంటామని చెబుతున్నారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఏం నిర్మాణం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటామని చెప్పారు.రూ. 4 నుండి 5 కోట్లు- చిన్న సినిమాకు ఖర్చు అవుతుంది. చిన్న సినిమా నిర్మాతలు ఇప్పటి నుంచి ఎవరితో అయినా సినిమాలు చేసుకోవచ్చు. ప్రొడ్యూసర్స్ మీద దాడి చేస్తే తాట తీస్తాం.పెద్ద హీరోలకు నిర్మాతలు తమ బాధలు చెప్పుకున్నారు. కార్మికులు గొంతెమ్మ కోరికలు విడనాడాలి. రెండు రోజుల్లో సమ్మె ముగుస్తుందని భావిస్తున్నా...నిన్ననే దిల్ రాజుతో మాట్లాడను మళ్ళీ ఎప్పుడు కబురు పంపినా మాట్లాడడానికి మేము సిద్ధం అన్నారు. నిర్మాత చదలవాడ శ్రీనివాస్ మాట్లాడుతూ చాంబర్, కౌన్సిల్ మాత్రమే ఈ సమస్య పై మాట్లాడే అధికారం ఉంది.తొందరలోనే సమ్మె ముగుస్తుందని ఆశిస్తున్నాం. ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల కంటే తెలుగు రాష్ట్రాల్లో జీతాలు ఎక్కువగా ఇస్తున్నాం. చిన్న సినిమా బ్రతికితేనే సినిమా బ్రతుకుటుంది.98 శాతం ఫెల్యూర్ ఉంది. నిర్మాత చనిపోతూ కార్మికులను బ్రతికిస్తున్నాడు. అసలు ఇస్తున్న రెమ్యునరేషన్ ను 25 శాతం తగ్గించి ఇవ్వాలని అనుకున్నాం. కానీ స్టార్ హీరోలతో తీయని సినిమా ఏదైనా చిన్న సినిమానే. నిర్మాతలు కోమాలో ఉన్నారు. ఆక్సిజన్ తీసేసి మమ్మల్ని చంపేయవద్దు. ఈ సమస్య ఛాంబర్ లోనే పరిష్కరించుకుంటాం. ఇతరుల ప్రమేయం అవసరం లేదు. అందరం ఒకే కుటుంబ సభ్యులమని అన్నారు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# కోతుల ఆహారం కోసం పండ్ల మొక్కలు

### కొండగట్టులో 500 మొక్కలు నాటిన నేచర్ లవర్ ఫౌండేషన్ సభ్యులు



**కొండగట్టు:** కోతులకు భవిష్యత్తులో శాశ్వత ఆహారం అందించేందుకు నేచర్ లవర్ ఫౌండేషన్ సభ్యులు గురువారం అటవీ శాఖ అధికారులతో కలిసి 500కు పైగా పండ్ల మొక్కలను ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ప్రాంతంలో నాటారు. ఇందులో అల్లనేరేడు, రేగు, సీతాఫల్, మేడి, చింత మొక్కలున్నాయి. వీరితో పాటు రామకృష్ణ, ఎన్ఎస్వీ డిగ్రీ కళాశాలలకు చెందిన 200 మంది విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ కొండగట్టు అంజనేయ స్వామి దర్శనానికి ప్రతిరోజు ఎంతోమంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వస్తుంటారని, వారిలో చాలామంది కోతులకు ఆహారాన్ని అందించినప్పటికీ వాటికి సరిపోయేంత ఆహారం లభించడం లేదన్నారు. దీంతో అడవుల్లో ఉండాల్సిన వానరాలు ఆహారం కోసం ప్రజాక్షేత్రంలోకి వస్తున్నాయన్నారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కొండగట్టు వద్ద మొక్కలు పండ్ల మొక్కలు నాటినట్లు చెప్పారు. మొక్కలు నాటడం చాలా సులువు అని, వాటిని ఎల్లప్పుడూ సంరక్షిస్తూ సరైన సమయంలో నీటిని అందిస్తూ కాపాడినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**సిరిసిల్ల:** జాతీయ చేనేత దినోత్సవాన్ని గురువారం సిరిసిల్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న నేతన్న విగ్రహానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కే కే మహేందర్ రెడ్డి, ప్రముఖులు పూలమాలలు వేశారు. జై నేతన్న.. జై నేతన్న అనే నినాదాలు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న వివిధ ఆర్డర్లు, యార్న్ బ్యాంకు, స్కూల్ యూనిఫాం, విద్యుత్ సబ్సిడీ అంశాలను పలువురు ప్రజా ప్రతినిధులు గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, వస్త్ర పరిశ్రమ యజమానులు, ఆసాములు, నేత కార్మికులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఎరువులను సక్రమంగా రైతులకు సరఫరా చేయండి.

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- చెల్పూర్ మేజర్ జి పి లో కలెక్టర్ అకస్మిక తనిఖీ.



భూపాల పల్లి ఆగస్టు7 ( సమయం న్యూస్).జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం చెల్పూర్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో నడుస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా ఎంత ధరకు విక్రయిస్తున్నారో రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టాకు రిజిస్టర్లు, రోజువారీ నిల్వల వివరాలు పరిశీలించి సరైన విధంగా నిర్వహణ జరుగుతుందో లేదో తనిఖీ చేశారు. పట్టాలు లేని రైతులకు ఆదారికార్డు నమోదు చేస్తూ ఎరువులు ఇవ్వాలని సూచించారు. ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రైతులు ఎలాంటి ఆందోళన పడొద్దని, అవసరం మేర కొనుగోలు చేసుకోవాలని తెలిపారు.

తదుపరి గ్రామంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కూడా పరిశీలించిన కలెక్టర్, అందిస్తున్న వైద్య సౌకర్యాలను పరిశీలించారు. ఔషధాల నిల్వలు, రోగులకు ఇచ్చే సేవల గురించి సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు నాణ్యత పాటించాలని సూచించారు. ఎలాంటి వ్యాధులకు చికిత్స కు వస్తున్నారని వైద్యాధికారి ని అడిగి తెలుసుకున్నారు.



జ్వరం ప్రబలిన ప్రాంతంలో వైద్య కేంద్రాలు నిర్వహించాలని, ఇంటింటి సర్వే నిర్వహించి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా లాబ్, మందుల గది, జనరల్ వార్డులను పరిశీలించారు. ప్రహరి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, వ్యవసాయ శాఖ ఏఓ ఐలయ్య, వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ లో వర్షాలకు ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా పటిష్ట చర్యలు.

### చీఫ్ సెక్రటరీ కే. రామకృష్ణ రావు.

హైదరాబాద్, ఆగస్టు 7 ,( సమయం న్యూస్).: జీహెచ్ ఎంసీ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏవిధమైన ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు ఆదేశించారు. భారీ వర్షం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాలతో పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి సి.ఎస్. నేడు సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో విపత్తుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జల మండలి ఎండి అశోక్ రెడ్డి, విద్యుత్ విభాగం సి.ఎం.డి ముష్రాఫ్ అలీ, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక మూడు పోలీస్ కమిషనరేట్ల కమీషనర్లు, హైదరాబాద్, రంగా రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, నేడు సాయంత్రం నుండి ఆకస్మికంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల అప్రమత్తంగా ఉండి ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నగరంలోని కొన్ని ప్రాంతాలలో 12 సె.మి. వరకు వర్ష పాతం రికార్డ్ అయిందని తెలియజేశారు. వర్షం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, నీటి నిలిచే ప్రాంతాల (వాటర్ లాగింగ్ పాయింట్స్)పై ప్రత్యేక దృష్టి సారించాలని సి.ఎస్ ఆదేశించారు. ముఖ్యంగా వాటర్ లాగింగ్ రిపోర్ట్ అవుతున్న ఐటీ కారిడార్, టివీ-9, టైమ్స్ ఆఫ్ ఇండియా, రాజ్ భవన్, షేక్ పేట్ ఏరియాలలో నీటి నిలువ సమస్య వస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వర్షాల వల్ల ప్రజలకు అసౌకర్యం కలగకుండా జీహెచ్ఎంసీ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు



వెళ్ళవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలు డ్రైనేజ్ నాలాలు మూతలు ఎట్టి పరిస్థితుల్లో తొలగించవద్దని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా వర్షం పడే సమయంలో విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండకూడదని తెలిపారు.క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలని సూచించారు. హైడ్రా (HYDRAA)తో సమన్వయం చేసుకుంటూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

అందరు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది వేగంగా స్పందిస్తున్నారని తమంతా అప్రమత్తంగా ఉన్నామని అధికారులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి తెలియజేశారు. 250 టీంలు క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నట్లు తెలియజేశారు. NDRF/ SDRF/HYDRAA,GHMC టీంలు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. జిహెచ్.యం.సి, కలెక్టర్ కార్యాలయాలలో కంట్రోల్ రూమ్స్ పని చేస్తున్నాయని తెలిపారు. ఈరోజు రాత్రి హిమాయత్ సాగర్ కు చెందిన ఒక గెట్ ను ఓపెన్ చేసి 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు వెల్లడించారు. దాదాపు 250 విద్యుత్ కు సంబంధించిన సమస్యలు రిపోర్ట్ అయినాయని అందులో 149 సమస్యలు వెంటనే పరిష్కరించామని, మిగతా ఫిర్యాదులు ఇంకో 30 నిమిషాలలో పూర్తివుతాయని చెప్పారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రభుత్వ యంత్రాంగం సూచనలను పాటించి సహకరించాలని కోరారు. ఈ వర్షాల నేపథ్యలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ లుఏర్పాటు చేసి పరిస్థితులను సమీక్షించాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ లో జీహెచ్ ఎంసీ పరిధిలో బల్దియాకు చెందిన దాదాపు 150 బృందాలు క్షత్ర స్థాయిలో ఉంది నీటి నిల్వలను తొలగించడం, లోతట్టు ప్రాంతాలలో ముంపుకు గురికాకుండా చూడడం తదితర చర్యలను చేపడుతున్నారని వెల్లడించారు. అదేవిధంగా హైడ్రాకు చెందిన 201 మాన్సూన్ బృందాలు క్షేత్ర స్థాయిలో ఉన్నాయని తెలిపారు. ప్రధానంగా వర్షపు నీటితోఉన్న ప్రధాన రహదారులలో నీటిని తొలగించి రవాణా సాఫీగా చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నగరంలో భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న విధ్యుత్ ట్రాన్సఫారాలు, విధ్యుత్ లైన్లనుయుద్ధ ప్రాతిపదికగా పునరుద్దరించాలని ఎస్.పి.డి.సి.ఎల్ సి.ఎం.డి ని ఆదేశించారు. అగ్ని మాపక, విపత్తు నిర్వహణ శాఖ కు చెందిన బృందాలన్నీ తగు ఎక్విప్మెంట్ తో సిద్ధంగా ఉన్నాయని వివరించారు. నగర్ ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు కలుగ కుండా అన్ని ముందస్తు జాగ్రత తీసుకుంటున్నామని సి.ఎస్ తెలిపారు. వర్షాలు, వరదల వల్ల ఏవిధమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో జీహెచ్ ఎంసీ, హైదరాబాద్, రంగా రెడ్డి, మేడ్చల్ కలెక్టరేట్ ల కంట్రోల్ రూంలకు , హైడ్రా కంట్రోల్ రూమ్ లతోపాటు దయాల్ 100 ,116 లకు ఫోన్ చేయాలని సి.ఎస్ సూచించారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాల పల్లి ఆగస్టు7( సమయం న్యూస్). :చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేనేత కార్మిక సంఘాల నాయకులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఇది గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికి మూలస్తంభంగా నిలుస్తోందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేనేత కార్మికులకు రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. స్వాతంత్ర్య సముపార్జనలో చేనేత రంగం ఒక సాధనంగా నిలిచిందని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చినట్లు పేర్కొన్నారు. 1905వ సంవత్సరం ఆగస్టు 7న స్వదేశీ వస్తువుల బహిష్కరణపై జరిగిన సమావేశంలో విదేశీ వస్త్రాలు బహిష్కరించడంతో పాటు దేశీయ ఉత్పత్తుల వినియోగానికి పిలుపునిచ్చారని, అలా విదేశీ వస్తు బహిష్కరణల కీలకరోజైన ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో మగ్గాలపై బట్టలు నేసే కార్మికులు చాలామంది ఉన్నారని, మహదేవ్ పూర్ మండలంలో దసలి పట్టుతో నేసే బట్టలు విదేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు వర్కు షెడ్ ఏర్పాటు చేయాలని చేసిన విజ్ఞాపనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి





చర్యలు తీసుకుంటామని అన్నారు.చేనేత రంగంలో విశిష్ట కృషి చేసిన చేనేత కార్మికులను జిల్లా కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. చేనేత దినోత్సవంపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పద్మశాలి సంగం అధ్యక్షులుభీ మనా ధుని సత్యనా రాయణ, చేనేత సహకార సంఘం సొసైటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.





ఉల్లాస్ నవభారత్ సాక్షరత , జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం వివిధ శాఖల నుండి నియమించిన ఙూ= లకు డైట్ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సమయం న్యూస్ అదిలాబాద్..